# మనుష్యుడు ఏపాటివాడు?

రెండవ పాఠము

## దేవుని స్వరూపము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక

ఉపోద్ఘాతం .............................................................. 1
స్థానము .............................................................. 2
అబద్ధ దేవతల యొక్క స్వరూపములు .............................................................. 2
విగ్రహములు .............................................................. 2
రాజులు .............................................................. 5
నిజమైన దేవుని యొక్క స్వరూపములు .............................................................. 6
పదజాలము .............................................................. 7
యేసు .............................................................. 9
అధికారము .............................................................. 12
గుణములు .............................................................. 14
నైతిక .............................................................. 15
తార్కిక .............................................................. 18
ఆత్మీయ .............................................................. 21
అనుబంధములు .............................................................. 23
దేవుడు .............................................................. 23
దేవుని స్వభావమును ప్రతిబింబించుట .............................................................. 23
శుద్ధమైన ఆరాధనను ప్రోత్సహించుట .............................................................. 25
దేవుని రాజ్యమును కట్టుట .............................................................. 27
మానవులు .............................................................. 27
గౌరవము .............................................................. 28
న్యాయము .............................................................. 29
సృష్టి .............................................................. 30
ముగింపు .............................................................. 32

# మనుష్యుడు ఏపాటివాడు?

రెండవ పాఠము

దేవుని స్వరూపము

## ఉపోద్ఘాతం

చిన్న పిల్లలు తమ తల్లిదండ్రుల కొరకు గీసిన చిత్రములను మీరు ఎప్పుడైనా చూశారా? అవి చాలాసార్లు ఆ తల్లిదండ్రుల చిత్రముల వలె కనిపించవుగాని, వారు ఆ చిత్రములను చాలా జాగ్రత్తగా దాచిపెడతారు. వారికి, ఆ చిత్రముల యొక్క విలువ వాటి యొక్క నాణ్యతలో కనిపించదుగాని, వారి పిల్లలు వారి కొరకు కలిగియున్న భావనలలో కనిపిస్తుంది. ఆ చిత్రములు ఎంత వికారముగా గీయబడినప్పటికీ, అవి తల్లిదండ్రులను సూచిస్తాయి. ఆధునిక మానవాళి విషయములో కూడా ఇదే నిజమైయున్నది. మనము దేవుని యొక్క పరిపూర్ణమైన చిత్రములుగా లేనప్పటికీ, మనము ఆయన స్వరూపములమైయున్నాము. మరియు అది మనకు మర్యాదను, గౌరవమును మరియు అధికారమును, లోకములో ఉన్నతమైన పిలుపును ఇస్తుంది.

*మనుష్యుడు ఏపాటివాడు?* అను మన పాఠ్య క్రమములో ఇది రెండవ పాఠము. ఈ పాఠమునకు “దేవుని స్వరూపము” అను శీర్షికనిచ్చాము, ఎందుకంటే మానవులు దేవుని స్వరూపమందు సృజించబడుట అంటే అర్థము ఏమిటో ఇక్కడ మనము పరీక్షిస్తాము.

దేవుని స్వరూపములుగా ఉండుట అంటే దేవుని ప్రతిమగాను లేక చిత్రముగాను ఉండుట అని ఇంతకు ముందు పాఠంలో మనము చూశాము. పురాతన పశ్చిమ ఆసియాలో, రాజు యొక్క దయను మరియు గొప్పతనమును పౌరులకు గుర్తు చేయుటకు, రాజుకు లోబడియుండమని ప్రజలను ప్రోత్సహించుటకు, మరియు తన ప్రజలతో రాజు ఉన్నాడు అని చూపుటకు రాజ్యమంతటిలో రాజు యొక్క ప్రతిమలు నిలబెట్టబడేవి. అదే విధముగా, మానవులు దేవుని పోలికెలో చేయబడ్డారు. ఆది. 1:27లో ఇలా వ్రాయబడియున్నది:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను (ఆది. 1:27).

మానవులు సృష్టియావత్తుకు దేవుని శక్తిని, అధికారమును మరియు మంచితనమును గుర్తు చేయు భౌతిక ప్రతినిధులుగా ఉన్నారు. మరియు మన ద్వారా, ఆయన సర్వ లోకము మీద మరియు దానిలోని జీవులన్నిటి మీద తన పరిపాలనను కనుపరుస్తాడు.

ఈ పాఠంలో, దేవుని స్వరూపములుగా మానవుల యొక్క పాత్రలోని మూడు కోణములను మనము పరిశీలన చేద్దాము. మొదటిగా, దేవుని స్వరూపము మనకు ఇవ్వబడిన స్థానము లేక పదవి అయ్యున్నదని మనము చూద్దాము. రెండవదిగా, దేవుని స్వరూపములుగా మనము కలిగియున్న గుణముల మీద దృష్టిపెడదాము. మరియు మూడవదిగా, దేవుని స్వరూపములుగా మన అనుబంధముల యొక్క స్వభావమును వర్ణించుదాము. ముందుగా మన స్థానమును చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# స్థానము

"దేవుని స్వరూపము" అను స్థానము దేవుడు మానవాళికి ఇచ్చిన అధికారములో నాటబడియున్నది. ఇంతకు ముందు పాఠంలో మనము చూసినట్లు, ఆయన తరుపున సృష్టిని పాలించుటకు దేవుడు మానవులను నియమించాడు. ఆది. 1:25-27ను వినండి:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).

లేఖనము మనలను దేవుని స్వరూపములు అని పరిచయం చేసిన వెంటనే, మనము సృష్టిని ఏలుచున్నాము అని అది సెలవిస్తుంది. కాబట్టి, దేవుని స్వరూపముగా ఉండుటలో ఒక ప్రాముఖ్యమైన అంశము ఏమనగా మనము నియమించబడిన నాయకుల స్థానమును కలిగియున్నాము. వేదాంతశాస్త్ర పరిభాషలో, మనము దేవుని యొక్క "ఉప-రాజ ప్రతినిధులము"గా — ఆయనకు పరిపాలనా సహాయకులముగా ఉన్నాము, లేక పురాతన పశ్చిమ ఆసియా పరిభాషలో, ఆయన సేవకులము లేక "సామంత" రాజులముగా ఉన్నాము.

మొదటిగా, బైబిలు కాలములలో అబద్ధ దేవతల ప్రతిమలు ఏ విధముగా పని చేశాయో చూచుట ద్వారా ఈ స్థానమును మనము చూద్దాము. మరియు రెండవదిగా, ఈ స్వరూపములు నిజమైన దేవుని యొక్క స్వరూపములుగా మన పాత్ర మీద ఎలా దృష్టిని నిలిపాయో చూద్దాము. అబద్ధ దేవతల స్వరూపములను చూస్తూ ఆరంభిద్దాము.

## అబద్ధ దేవతల యొక్క స్వరూపములు

ఈ పాఠంలో మన ఉద్దేశముల కొరకు, పురాతన పశ్చిమ ఆసియాలో అబద్ధ దేవతల యొక్క రెండు రకముల స్వరూపముల మీద మనము దృష్టి పెడదాము: విగ్రహములు మరియు రాజులు. ముందుగా విగ్రహములను గూర్చి చూద్దాము.

### విగ్రహములు

> పురాతన పశ్చిమ ఆసియాలోని మతములను గూర్చి మనము చేసిన అధ్యయనము మరియు పరిశోధనల ద్వారా, విగ్రహములను ఆరాధించుట ఆ దినములలో చాలా సామాన్యమైన విషయమని మనము తెలుసుకుంటాము. వారు వాటిని ఆరాధించేవారు మరియు అవి వారు బలమునకు మరియు అనేక ఆశీర్వాదములకు మూలముగా ఉన్నాయని భావించేవారు. విగ్రహములనుగాని లేక ఆయన ప్రతిమలను గాని లేక ఆయనను పోలిన ప్రతిమలను గాని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> చేసుకోకూడదని దేవుడు తన ప్రజలను హెచ్చరించాడు. దీనికి ప్రధానమైన కారణము ఏమిటంటే, దేవుడు ఆత్మయైయున్నాడు మరియు భౌతిక hm
>
> శరీరములో లేక ప్రతిమలో ఆయనను నిర్వచించుట సాధ్యము కాదు. మనము స్పృశించగల ఇతర విషయములను ఆరాధించుట నుండి దేవుని శక్తి మరియు ఆయన మహత్వము మనలను ఆపుచేస్తుంది.
>
> — డా. రియాద్ ఖాస్సిస్, అనువాదము

విగ్రహములు చేతితో చేయబడిన ప్రతిమలైయున్నాయి. అయితే అవి కేవలం దేవతల యొక్క దృశ్య ప్రాతినిధ్యాలు మాత్రమే కాదు. ఒక విగ్రహము చేయబడినప్పుడు, అది ప్రాతినిధ్యము వహించిన దేవత ఆత్మీయముగా ఆ విగ్రహములోనికి వస్తాడు లేక దానిలో నివసిస్తాడు అని తలంచేవారు. ఇందుమూలముగానే ప్రాచీన మతములువారు విగ్రహములను పూజించేవారు. దేవతలు తమ ప్రజల మధ్య నివసించుటకు ప్రతిమలను సాధనములుగా ఉపయోగించేవారని వారు నమ్మారు. ఈ విధముగా, విగ్రహములు ఆ దేవతలకు ప్రతినిధులుగాను, మరియు ప్రత్యామ్నాయాలుగాను అయ్యాయి.

ఈ నమ్మకమునకు ఆదిమ చారిత్రిక రుజువు క్రీ.పూ. మూడవ సహస్రాబ్దిలోని పిరమిడ్ల యుగములో ఒక ఐగుప్తు స్టెల, లేక చెక్కబడిన రాతి మీద నమోదు చేయబడింది. ఇతర దేవతలు నివసించుటకుగాను తహ్ దేవత విగ్రహములను చేశాడు అని ఇది వివరిస్తుంది. 1912లో ప్రచురించబడిన, జేమ్స్ హెన్రీ బ్రెస్టెడ్ రచనయైన *డెవలప్మెంట్ ఆఫ్ రిలీజియన్ అండ్ థాట్ ఇన్ ఎంషెంట్ ఈజిప్ట్*లో ఇవ్వబడిన ఈ మాటల యొక్క అనువాదమును వినండి:

> [తహ్] వారి శరీరముల పోలికలో, వారి మనస్సులకు సంతృప్తి కలిగించునట్లు ప్రతిమలను చేశాడు. తరువాత దేవతలు ప్రతి చెక్క, ప్రతి రాయి మరియు ప్రతిలోహములోనికి ప్రవేశించారు.

హబ. 2:18-19లో ప్రవక్తయైన హబక్కూకు ఈ నమ్మకమును విమర్శిస్తు ఇలా వ్రాశాడు:

> చెక్కడపు పనివాడు విగ్రహమును చెక్కుటవలన ప్రయోజనమేమి? ... కఱ్ఱనుచూచి మేలుకొమ్మనియు, మూగరాతిని చూచి లెమ్మనియు చెప్పువానికి శ్రమ; అది ఏమైన బోధింపగలదా? అది బంగారముతోను వెండితోను పూతపూయబడెను గాని దానిలో శ్వాసమెంత మాత్రమును లేదు (హబ. 2:18-19)

దైవిక ద్రవ్యము లేక శ్వాస వారి విగ్రహములలో నివసించింది, అనగా వారి దేవతలు తమ విగ్రహముల ద్వారా వారి మాటలను వినగలరు మరియు వాటికి స్పందించగలరు అని హబక్కూకు విమర్శించిన అబద్ధ మతములు నమ్మాయి. అయితే విగ్రహములలో అట్టి దైవిక సన్నిధి నిలిచియుండదని హబక్కూకు ఉద్ఘాటించాడు.

అదే విధముగా, యెషయ 44లో, ఒక వడ్లవాడు చెట్టు కొట్టి దానితో పొయ్యికట్టెలు చేసి, దాని మీద భోజనం వండి దానిలో మిగిలిన దాని నుండి ఒక విగ్రహమును చేస్తాడు అని చెబుతూ దేవుడు విగ్రహముల ఉపయోగమును హేళన చేశాడు. ఆ విగ్రహము ఏ విధముగా కూడా విశేషమైనది కాదని స్పష్టమైయ్యుంటుంది. అయితే విగ్రహారాధికులు ఎంత మోసములో బ్రదుకుతారంటే వారు తమకు తాము చెప్పుకొను అబద్ధములను గుర్తించలేరు. యెషయా 44:13-20లో మనము చదువునట్లు:

> వడ్లవాడు... దేవదారుచెట్లను నరుకవలెనని పూనుకొనును శ్మశానావృక్షమును గాని సరళవృక్షమును గాని సింధూరవృక్షములనుగాని అడవి వృక్షములలో ఏదో ఒకదానిని తీసికొనును... ఒకడు పొయ్యికట్టెలకు వాటి నుపయోగించును వాటిలో కొంతతీసికొని చలి కాచుకొనును నిప్పు రాజబెట్టి రొట్టె కాల్చుకొనును దానిలో మిగిలిన భాగముతో తనకు దేవతగానున్న విగ్రహమును చేయించుకొనును దానియెదుట సాగిలపడుచు నమస్కారము చేయుచు నీవే నా దేవుడవు నన్ను రక్షింపుమని ప్రార్థించును... ఎవడును ఆలోచనచేయడు,... నా కుడిచేతిలో అబద్ధమున్నది గదా... (యెషయా 44:13-20).

వారు తమ విగ్రహములకు ఆహారమును పెట్టినప్పుడు, లేక వాటిని నూనెతో అభిషేకించినప్పుడు, లేక ఇతర విధములుగా వాటిని పూజించినప్పుడు, వారు చూపు ఆసక్తి ద్వారా తమ దేవతలు మహిమను పొందుతారని మరియు లాభమును పొందుతారని పురాతన విగ్రహారాధికులు నమ్మేవారు. కాని వాస్తవానికి, విగ్రహాలు శక్తిలేనివి, మరియు వాటిలో ఏ విధమైన ఆత్మ కూడా నివసించదు. అయితే ద్వితీ. 32:17; కీర్తనలు 106:37; మరియు 1 కొరింథీ. 10:20 వంటి చోట్ల మనము నేర్చుకొనునట్లు, *కొన్ని* అబద్ధ దేవతలు వాస్తవానికి దయ్యములు అని లేఖనము బోధిస్తుంది. *మిగిలిన* అబద్ధ దేవతలు స్పష్టముగా కల్పితములైయున్నవి. అయితే ఏది ఏమైనా, విగ్రహములు విలువలేనివి మరియు శక్తిలేనివైయున్నాయి.

విగ్రహములు దేవతల ప్రతిమలైయున్నవి అను విషయమును లేఖనములు తిరస్కరించుటలేదు. అవి ప్రాతినిధ్యము వహించు దేవతలు అబద్ధములు అని, మరియు ప్రతిమలు శక్తిలేనివి అని లేఖనము ఉద్ఘాటిస్తుంది. అయితే ఈ అబద్ధ మతములు ఎన్ని తప్పిదములు కలిగియున్నను, "దేవుని స్వరూపము" అను పదమును ప్రాచీన ప్రజలు ఏ విధంగా అర్థము చేసుకున్నారు అను విషయమును అర్థము చేసుకొనుటలో అవి మనకు సహాయం చేయగలవు. ప్రాచీన శ్రోతలకు, దేవుని ప్రతిమ ఒక పవిత్రమైన వస్తువు అని అవి చూపుతాయి. ప్రతిమలు దేవతలకు ప్రాతినిధ్యములుగా ఉండేవి. అవి దేవతల మీద నమ్మకమును వ్యక్తపరిచేవి మరియు ప్రోత్సహించేవి. అవి దేవతల యొక్క గౌరవమును వ్యాప్తిచెందించేవి. మరియు దేవతలు ప్రజల మధ్య ఉండుటకు మరియు వారి ప్రజలను దీవించుటకు అవి సాధనములుగా ఉన్నాయని ప్రజలు తలంచేవారు.

విగ్రహములు అబద్ధ దేవతల యొక్క స్వరూపములుగా ఎలా పని చేశాయో చూశాము గనుక, ఇప్పుడు మానవ రాజులను చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## రాజులు

పురాతన పశ్చిమ ఆసియాలోని అనేక సంస్కృతులలో, రాజులను తాము సేవించు దేవతల యొక్క "స్వరూపములు" అని పిలచేవారు. విగ్రహములలో దేవతలు నివసిస్తారు అను ఆలోచనను పోలిన విధముగానే, రాజులకు దేవతల యొక్క విశేషమైన సన్నిధిలోనికి వెళ్లు అవకాశం ఉండేదని భావించేవారు కాబట్టి కొంతవరకు వారిని ఇలా పిలవడం జరిగేది. రాజులు దేవుని చిత్తమును ప్రతిబింబించేవారు కాబట్టి కూడా కొంత వరకు ఇలా జరిగేది. రాజులు దేవతల యొక్క చిత్తమును మరియు జ్ఞానమును నేర్చుకోవలసియుండేది, మరియు తరువాత ఆ చిత్తమును తమ రాజ్యము అంతటా అమలుపరచవలసియుండేది.

ఉదాహరణకు, క్రీ.పూ. 1500 మొదలుకొని ఐగుప్తులో నూతన రాజ్యము కాలములో, ఫరోలు పేర్వేరు దేవతల యొక్క స్వరూపములుగా సంబోధించబడేవారు. మరియు ఈ ఆచారము పాత నిబంధన కాలములో కూడా కొనసాగింది. క్రీ.పూ. పదహారవ శతాబ్దములో పాలించిన అమోసిస్ I రాజును సూర్య దేవత అయిన "రే యొక్క స్వరూపము" అని పిలచేవారని మనకు తెలుసు. క్రీ.పూ. పద్నాల్గవ శతాబ్దములో పాలించిన అమెనోఫిస్ IIIను అమోను దేవత "నా జీవించు స్వరూపము" అని సంబోధించింది. "నీవు నా ప్రియ కుమారునివి... నా స్వరూపమువు... సమాధానముతో భూమిని పాలించుటకు నేను దానిని నీకిచ్చాను" అని అమోన్-రే దేవత అమెనోఫిస్ IIIకు సెలవిచ్చింది. ఈ సంబోధనలలో మనము చూస్తునట్లు, ఫరోలు దేవతల యొక్క భూలోక రాజ్యములను పాలించారు కాబట్టి వారు దేవతల యొక్క స్వరూపములుగా పరిగణించబడేవారు. దేవతలు వారికి విశేషమైన అనుగ్రహమును చూపారని, వారితో తరచుగా సంభాషిస్తూ ఉండేవారని, మరియు రాజులు తమ చిత్తములను నెరవేర్చాలని కోరారని ప్రజలు ఆలోచించేవారు.

అష్షూరు వంటి మెసొపొతమియ రాజ్యములలో కూడా మనము దీనిని చూస్తాము, కాని అక్కడ ఈ ఆచారము తక్కువ ఖ్యాతిని పొందిది. అనేకమంది రాజులను సూర్య దేవతయైన షమాష్ యొక్క స్వరూపముగాను, అష్షూరీయుల సర్వదేవతయైన మర్దుక్ యొక్క స్వరూపముగాను, మరియు మార్దుక్ కు మరొక పేరైన "ప్రభువు" అను అర్థము గల బెల్ యొక్క స్వరూపముగాను సంబోధించేవారు. మరియు కొన్నిసార్లు, ఏ దేవత పేరు తీసుకొనకుండా, వారిని కేవలం దేవత యొక్క స్వరూపముగా మాత్రమే గుర్తించేవారు. ఉదాహరణకు, *స్టేట్ ఆర్కైవ్స్ ఆఫ్ అస్సిరియ*, వాల్యూం 10, అధ్యాయం 10లో యాజకుడైన అదాద్-షుము-ఉసుర్ ఎసర్హద్దోన్ రాజుకు వ్రాసిన ఒక లేఖ ఉన్నది. క్రీ.పూ. 681 మరియు 669 మధ్య కాలములో, అదాద్-షుము-ఉసుర్ ఇలా వ్రాశాడు:

> **మానవుడు ఒక దేవత యొక్క ఛాయ వలె ఉన్నాడు... అయితే రాజు ఒక దేవత యొక్క స్వరూపమైయున్నాడు.**

మునుపటి లేఖలో, ఎసర్హద్దోన్ మరియు అతని తండ్రి, అష్షూరు రాజైన సెన్నహరేబు ఇరువురు బెల్ యొక్క స్వరూపములైయున్నారని అదాద్-షుము-ఉసుర్ తెలియజేశాడు. కాబట్టి, *విశేషముగా* ఎసర్హద్దోన్ దేవత యొక్క స్వరూపము అని అతడు చెప్పలేదు. కాని, ఇతర ప్రజల కంటే ఎక్కువ రాజులకు దేవతలతో దగ్గర సంబంధం ఉంటుంది అని అదాద్-షుము-ఉసుర్ చెబుతున్నాడు. కాబట్టి, ఇతర ప్రజల కంటే ఎక్కువగా రాజులు దేవతలను పోలియున్నారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పురాతన పశ్చిమ ఆసియా స్వరూపములను పలు స్థాయిలలో గుర్తించేది అను సూచన "మానవుడు దేవత యొక్క ఛాయాగా ఉన్నాడు," అని అదాద్-షుము-ఉసుర్ పలికిన మాటలలో కనిపిస్తుంది. రాజులు దేవతల యొక్క నిజమైన స్వరూపములైయున్నారు, కాని తక్కువ స్థాయి గల ప్రజలు కూడా కొంత వరకు దైవిక స్వరూపములైయున్నారు — దేవత యొక్క వాస్తవిక స్వరూపమైయుండుటకు బదులుగా ఛాయ వలె ఉండుట — అని వారు నమ్మియుంటారు.

ఏది ఏమైనా, "దేవుని స్వరూపము" అను పదము యొక్క ఉపయోగము మోషే యొక్క వాస్తవిక శ్రోతలు ఆదికాండములో అతని బోధనలను ఏ విధంగా స్వీకరించారు అను విషయమును అర్థము చేసుకొనుటలో సహాయపడుతుంది. రాజులు దేవతల యొక్క అధికారమును మరియు చిత్తమును ప్రతిబింబించేవారు కాబట్టి, పురాతన శ్రోతలు రాజులను ప్రాథమిక స్వరూపములుగా చూసినట్లు అవి సూచిస్తాయి. ఫలితంగా, "దేవుని స్వరూపము" అను పదము మానవులకు అనువర్తించబడుటను వారు వినినప్పుడు, అది రాజు యొక్క పదవిని గూర్చి మాట్లాడుతుంది అని వారు సులభముగా అర్థము చేసుకొనియుంటారు.

బైబిలు కాలములలో పని చేసిన అబద్ధ దేవతల యొక్క స్వరూపములను చూచుట ద్వారా "దేవుని స్వరూపము" అను స్థానమును ఇప్పటి వరకు మనము పరిశీలించాము కాబట్టి, ఇప్పుడు లేఖనము మానవాళిని నిజ దేవుని యొక్క స్వరూపములుగా ఎలా వర్ణిస్తుందో చూద్దాము.

## నిజమైన దేవుని యొక్క స్వరూపములు

సృష్టి వారములో దేవుడు సర్వలోకమును సృజించాడు మరియు ఆజ్ఞాపించాడు అని ఆదికాండము 1వ అధ్యాయము మనకు తెలియజేస్తుంది. మరియు వారములోని ఆరవ మరియు చివరి పని రోజున, సృష్టిలో ఆయన చేసిన చివరి కార్యముగా, ఆయన మానవాళిని సృజించాడు. ఆది. 1:26ను వినండి:

> దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను (ఆది. 1:26).

మనము దేవుని యొక్క స్వరూపము మరియు పోలికె అయ్యున్నామని లేఖనము మొట్టమొదటిగా చెబుతుంది. దేవుడు మానవాళిని గూర్చి ఆలోచన చేయుటలోని ప్రధానమైన మార్గములలో ఇది ఒకటైయున్నది.

> కాబట్టి, మానవులు దేవుని స్వరూపమందు మరియు పోలికెలో చేయబడుటను గూర్చి బైబిలు మాట్లాడునప్పుడు, వాస్తవానికి, మానవులు ఏమైయున్నారో, మరియు మానవులు ఏమి చేయుచున్నారో అదంతా దేవుని స్వరూపమైయున్నదని బైబిలు ప్రధానముగా సెలవిస్తుంది. మరియు ఈ పదములు, ఒకదానిని మరొకటి బలపరుస్తాయి. కాబట్టి, మనము దేవుని స్వరూపమైయున్నాము. మరియు "పోలికె" అను పదము దీనిని మరింత క్షుణ్ణంగా

> వర్ణిస్తుంది. మనము దేవుని యొక్క ఖచ్చితమైన అచ్చు బొమ్మలము కాదు. మనము దేవుని పోలియున్నాము; కాబట్టి ఇది ప్రాతినిధ్య క్రియాశీలకముగా ఉన్నదిగాని, స్థిరమైన అచ్చు వలె లేదు. మనము ఏమైయున్నామో అదంతా దేవుని ప్రతిబింబిస్తుంది... దేవుడు తనకు ప్రతినిధులుగా ఉండునట్లు ఒకనిని చేయాలని తలంచినప్పుడు మానవాళి సృజించబడింది అను సత్యమును మనము మరచిపోకూడదు.
>
> — రెవ. రిక్ రోడ్జీవర్

మానవులు నిజమైన దేవుని యొక్క స్వరూపములైయున్నారు అను విషయమును గూర్చిన మన చర్చ మూడు భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, స్వరూపము మరియు పోలికె అను పదములకు బైబిలు పదజాలమును మనము విశదీకరిద్దాము. రెండవదిగా, యేసు దేవుని యొక్క పరిపూర్ణమైన స్వరూపముగా ఉన్నాడు అను విషయమును పరిగణిద్దాము. మరియు మూడవదిగా, దేవుని స్వరూపములుగా మనము కలిగియున్న అధికారమును వర్ణిద్దాము. ముందుగా స్వరూపము మరియు పోలికె అను పదజాలమును చూద్దాము.

## పదజాలము

"స్వరూపము" లేక హెబ్రీ భాషలో సెలెం, మరియు "పోలికె" లేక హెబ్రీ భాషలో డెముత్ అను పదముల యొక్క అర్థములు ఒకటి కాదు. కాని అవి అనేక విధాలుగా అంతర్ వ్యాప్తి కలిగియున్నాయి. సంఖ్యా. 33:52; 2 రాజులు 11:18; మరియు యెహెజ్కేలు 7:20 మరియు 16:17లో వలె ఒక "స్వరూపము" పోతపోయబడిన లేక చెక్కిన విగ్రహము అయ్యుండవచ్చు. 1 సమూ. 6:5, 11లో నిబంధన మందసముతో పాటు తిరిగివచ్చిన బంగారు ఎలుకల వలె అది ఒక మాదిరి అయ్యుండవచ్చు. కీర్తనలు 39:6 మరియు కీర్తనలు 73:20లో వలె అది ఒక ప్రతిబింబము లేక ఛాయ అయ్యుండవచ్చు.

భిన్నముగా, "పోలికె" అను పదము ఒక విగ్రహముతో ఎన్నడును గుర్తించబడదు. అయితే 2 దిన. 16:10లోని ఇత్తడి ఎద్దుల వలె అది శిల్పమును సూచిస్తుంది. 2 రాజులు 16:10లో బలిపీఠము కొరకు వేయబడిన రేఖామాత్రను లేక ప్రణాళికలను అది సూచిస్తుంది. మరియు పాత నిబంధన ప్రవచన రచనలన్నిటిలో, అది ఒకదానిని మరొకదానితో పోల్చుట ద్వారా ఆ వస్తువు యొక్క ఆకారమును లేక ధ్వనిని వర్ణిస్తుంది. ఉదాహరణకు, యెషయా 13:4లో, పర్వతముల మీద ధ్వని గొప్ప జనసమూహముల యొక్క ధ్వనిని *పోలియున్నది.* అనేక జంతువులను పోలిన మరియు వజ్రములు వలె ప్రకాశించిన సృష్టములు ఉన్న దేవుని రథ సింహాసనము యొక్క ప్రత్యక్షతను వర్ణించినప్పుడు యెహెజ్కేలు 1 మరియు 10 అధ్యాయములలో ప్రవక్తయైన యెహెజ్కేలు *పోలికె* అను పదమును ఉపయోగించాడు. మరియు దానియేలు 10:16లో, మనుష్య "పోలికె" లేక రూపములో ఉన్న ఒక దేవదూతయైన సందేశకుని గూర్చి ప్రవక్త వర్ణించాడు.

ఒకే విధముగా లేనప్పటికీ, స్వరూపము మరియు పోలికె అను పదముల యొక్క అర్థములు అంతర్ వ్యాప్తి చెందుతాయి, ఎందుకంటే ఆ రెండు ఒక ఉన్నతమైన వాస్తవికత యొక్క మాదిరిని లేక రేఖాచిత్రమును సూచిస్తాయి. అదే విధముగా, మానవులు దేవుని శక్తి, అధికారము మరియు

మంచితనమునకు మాదిరిగా ఉన్నారు కాబట్టి మనము దేవుని స్వరూపములుగాను, పోలికెలుగాను ఉన్నాము. నిస్సందేహముగా, మన శక్తి, అధికారము మరియు మంచితనము ఆయనతో పోల్చితే చాలా సూక్ష్మముగా ఉంటాయి. అయినను అవి ఆయన వైపుకు చూపుతాయి.

ఇప్పుడు, స్వరూపము మరియు పోలికె అను పదములను కలిపి ఉపయోగించినప్పుడు, వాటి యొక్క సమగ్ర అర్థము కేవలం అంతర్ వ్యాప్తి కంటే విశాలముగా ఉంటుంది అని అనేకమంది వేదాంతవేత్తలు నమ్ముతారు. విశేషముగా, "స్వరూపము" దేవునితో మన సామ్యమును చూపుతున్నప్పటికీ, "పోలికె" దేవునికి మానవాళికి మధ్య ఉన్న వ్యత్యాసమును తెలియజేస్తుంది అని, తద్వారా మనము ఖచ్చితముగా ఆయన వలె ఉన్నట్లు ఊహించుకోమని కొందరు వాదిస్తారు.

ఆది. 1:26 గాక పాత నిబంధనలో మరొక పదము మాత్రమే "స్వరూపము" మరియు "పోలికె" అను పదములను కలిపి ఉపయోగిస్తుంది: ఆదికాండము 5:3. ఇక్కడ, షేతు అతని తండ్రియైన ఆదాము యొక్క స్వరూపములోను, పోలికెలోను ఉన్నాడని తెలుపబడింది. అవును, భూలోక తండ్రి యొక్క స్వరూపము మరియు పోలికెలో ఉండుట దేవుని స్వరూపము మరియు పోలికెలో ఉండుట కంటే చాలా భిన్నముగా ఉన్నది. ఆదాము మరియు షేతు ఇరువురు మానవులే, కాని దేవుడు మాత్రమే దేవుడైయున్నాడు. రోమా. 3:30లో పౌలు వ్రాస్తున్నట్లు:

> దేవుడు ఒకడే (రోమా 3:30).

1 కొరింథీ. 8:6 మరియు యాకోబు 2:19లో కూడా మనము ఇలాంటి కథనములనే చూస్తాము.

మనము చిన్న దేవుళ్లము కాదని, మరియు భవిష్యత్తులో మనము దేవుళ్లము కాబోమని లేఖనము చాలా స్పష్టముగా తెలియజేస్తుంది. నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో మనము మహిమపరచబడినప్పుడు కూడా, మనము సృష్టములుగానే ఉంటాము, మరియు దేవుడు అప్పటికీ మన కంటే చాలా గొప్పవానిగా ఉంటాడు. అయినప్పటికీ, మనము దేవుని గుణముల యొక్క ప్రతిబింబములుగా మాత్రమే లేము అని చూచునట్లు ఆదాము మరియు షేతు మధ్య ఉన్న సామ్యము మనలను పురికొల్పాలి.

> దేవుని స్వరూపమందు మానవులు సృజించబడుటను గూర్చి మనము ఆలోచన చేసినప్పుడు, మన మధ్య సామ్యములు ఉన్నాయి మరియు భిన్నత్వములు కూడా ఉన్నాయి. మనము దేవుని స్వరూపమందు ఉన్నాము అని అది సంబోధించునప్పుడు, మనము చిన్న దేవుళ్లముగా ఉన్నామని దాని అర్థము కాదు అను విషయమును మనము జ్ఞాపకముంచుకోవాలి... మరొక మాటలో, మనము ఆయన చేసిన విధముగా కొన్ని పనులను చేయగలుగుతున్నాము. అనగా, మనము సృష్టించగలుగుతున్నాము. మనము శూన్యములో నుండి సృష్టించలేముగాని, మానవులను సృష్టికి రాయబారులుగా మనము చూసిన ప్రతిసారి, అది దైవిక స్వరూపము యొక్క ప్రతిబింబమైయున్నది. మనము నైతిక రాయబారులముగా కూడా ఉన్నాము. మనము ఎంపికలను చేసుకోగలము, ఏది మేలో మరియు ఏది కీడో మనము నిర్ణయించుకోగలము అను సత్యము; నైతిక రాయబారులుగా ఉండు శక్తి మనలో ఉన్నదను వాస్తవము కూడా దైవిక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

స్వరూపమునకు ప్రతిబింబముగా ఉన్నది. మరియు మనము ఆయన వలె దైవికమైన ఆలోచనలను కలిగియుండగలము మరియు దేవుని గూర్చి ఆలోచన చేయగలము అను సత్యము, మనము ఆయనను పోలియున్నాము అనుటకు రుజువులుగా ఉన్నాయి.

— డా. కెన్ కీత్లె

స్వరూపము మరియు పోలికె అను బైబిలు పదజాలములో నుండి వేదాంతవేత్తలు అనేక రకములైన సిద్ధాంతములను వెలికితీస్తారు. కొన్ని దేవుని సృష్టి మీద అధికారముపై దృష్టిని పెడతాయి. మరికొన్ని మనము వాస్తవముగా చేయు పనిని గూర్చి మాట్లాడతాయి. ఇంకొన్ని మనలను జంతువుల నుండి వేరుపరచు విధముగా మనము దేవుని గుణములను కలిగియున్నామను సత్యమును ఉద్ఘాటిస్తాయి. మరియు ఈ దృష్టికోణములన్నీ సత్యములైయున్నాయి. దేవుని సేవక రాజులముగా మనము భూమిని పాలిస్తాము కాబట్టి, మరియు మన బాధ్యతలను నెరవేర్చుటకు కావలసిన గుణములు మరియు సామర్థ్యతలు మనకు ఇవ్వబడినవి కాబట్టి మనము దేవుని స్వరూపములముగాను, పోలికెలుగాను ఉన్నాము.

స్వరూపము మరియు పోలికె అను పదజాలము దృష్ట్యా నిజమైన దేవుని స్వరూపములుగా మన స్థానమును ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, మనకు ఉత్తమమైన మాదిరి అయిన యేసును గూర్చి ఇప్పుడు చూద్దాము.

## యేసు

నరావతారియైన దేవునిగా, ఇప్పటి వరకు నివసించిన ప్రజలందరిలో యేసు మాత్రమే పరిపూర్ణమైన మానవుడైయున్నాడు. ఆయన ఎలాంటి పాపము లేకుండా, తాను కలిగియున్న మానవ గుణములన్నిటిలో పూర్ణుడైయున్నాడు. అంతేగాక, మెస్సీయ లేక క్రీస్తుగా, దేవుని రాజ్యముపైన ఆయన మానవ రాజుగా కూడా ఉన్నాడు. అవును, ఆయన స్వయంగా దేవుడైయున్నాడు కాబట్టి దేవుని విశేషమైన సన్నిధి ఏ ఇతర మానవమాత్రుని కంటే ఎక్కువగా ఆయనలో నివసిస్తుంది. కాబట్టి, దేవుని స్వరూపమును గూర్చి మనము ఏ విధంగా ఆలోచించినా, ఆ స్వరూపము ఎలా ఉండాలి అనుటను గూర్చి ఒక పరిపూర్ణమైన మాదిరి కొరకు మనము యేసు వైపు చూడాలి.

2 కొరింథీ. 4:4-6లో అపొస్తలుడైన పౌలు ఇలా వ్రాశాడు:

> దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము [అవిశ్వాసుల ఎదుట] ప్రకాశింప[దు]... గనుక మేము మమ్మునుగూర్చి ప్రకటించు కొనుటలేదు గాని, క్రీస్తుయేసునుగూర్చి ఆయన ప్రభువనియు, మమ్మునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము (2 కొరింథీ. 4:4-6).

ఈ వాక్యభాగములో, మిగిలిన మానవులందరి కంటే ప్రత్యేకమైన విధముగా పౌలు దేవుని స్వరూపమైన యేసును గుర్తించాడు. మొదటిగా, అతడు దేవుని స్వరూపమును దేవునిగా యేసు యొక్క దైవిక మహిమతో అనుబంధపరచాడు. రెండవదిగా, ప్రభువు లేక రాజుగా యేసు యొక్క మానవ స్థానమును అతడు ఉద్ఘాటించాడు.

దేవుని యొక్క పరిపూర్ణమైన స్వరూపముగా, యేసు దైవిక మహిమను ఏ ఇతర సృష్టము కంటే ఎక్కువగా కనుపరచాడు. కొలస్సీ. 2:9లో, దేవుడు దేనిని వెనుదీయక క్రీస్తులో పరిపూర్ణముగా నివసిస్తాడని, తద్వారా క్రీస్తులో దేవుని యొక్క ప్రతి గుణము ఉన్నదని మరియు వ్యక్తపరచబడినదని పౌలు బోధించాడు. ఫలితంగా, యేసు తన మహిమను బయలుపరచినప్పుడు — దీనిని సాధారణంగా గొప్ప వెలుగుగా చూస్తారు — ఆయన దృశ్య రూపముగా మన త్రియేక దేవునికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అయితే ఆయన మహిమ యొక్క ప్రత్యక్షత దీని కంటే లోతుగా వెళ్తుంది. దేవుని మహిమలో ఆయన అంతరంగ యోగ్యత, ఆయన ఘనత, మరియు ఆయన పొందు స్తుతి కూడా ఉన్నాయి. క్రీస్తులో దేవుని విషయములో కూడా ఇవన్నీ వాస్తవమైయున్నాయి. హెబ్రీ పత్రిక రచయిత, హెబ్రీ 1:3లో ఈ క్రింది విధంగా చెప్పుతున్నాడు:

> ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయుండి . . . (హెబ్రీ. 1:3).

మరియు యోహాను 14:9లో యేసు స్వయంగా సెలవిచ్చినట్లు:

> నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు (యోహాను 14:9).

యేసు ప్రభువైయున్నాడు కాబట్టి ఆయన దేవుని యొక్క నిజమైన స్వరూపమైయున్నాడని కూడా పౌలు చెప్పాడు. యేసు సృష్టి మీద దేవుని పరిపాలనను పరిపూర్ణముగా అభ్యసించు రాజైయున్నాడు అను సత్యమును "ప్రభువు" అను పదము సూచిస్తుంది. దేవుని ఉప-ప్రతినిధులుగా లేక సామంత రాజులుగా, ఆది. 1:26-28లో మానవులందరికీ ఈ బాధ్యత ఇవ్వబడినది. అయితే విమోచించబడిన మానవాళికి రాజుగా, దేవుని ధర్మశాస్త్రమును ఉన్నది ఉన్నట్లుగా పాటించువానిగా, యేసు ఈ స్థానమును సంపూర్ణముగా నెరవేర్చుచున్నాడు. కొలస్సీ. 1:13-18లో దేవుని స్వరూపముగా యేసు యొక్క మహిమను మరియు రాజత్వమును పౌలు ఎలా వర్ణించాడో వినండి:

> [తండ్రి] మనలను… తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను… ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు; ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు;



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను (కొలస్సీ. 1:13-18).

యేసుకు అన్నిటిలో ప్రాముఖ్యము ఉన్నది కాబట్టి ఆయన దేవుని స్వరూపమైయున్నాడు. ఆయన తన సొంత రాజ్యమునకు రాజైయున్నాడు. ఆయన సృష్టి అంతటిలో జ్యేష్ఠుడైయున్నాడు, అనగా, సృష్టి యావత్తు మీద ఆయనకు సంపూర్ణ హక్కులు ఉన్నాయి. ఆయన అధికారములన్నిటి యొక్క సృష్టికర్తయైయున్నాడు, అనగా ఆయన కలిగియున్న అధికారము ఇతరుల కంటే గొప్పదైయున్నది. ఆయన సంఘమునకు శిరస్సుగాను లేక నాయకునిగాను ఉన్నాడు, మరియు పునరుత్థానము పొంది, మహిమపరచబడిన మనుష్యులలో మొదటి వాడను ఘనత ఆయనకు ఉన్నది. ఈ మార్గములన్నిటిలో, యేసు దేవుని శక్తి మరియు మహిమ యొక్క పరిపూర్ణమైన ప్రతినిధిగా ఉన్నాడు, మరియు మానవుల ద్వారా వ్యక్తపరచబడినప్పుడు దేవుని రాజత్వము మరియు అధికారము ఎలా ఉంటుంది అనుటకు ఒక పరిపూర్ణమైన ఉదాహరణగా ఉన్నాడు.

> యేసు దేవుని యొక్క పరిపూర్ణమైన స్వరూపమైయున్నాడు. యేసు రెండవ ఆదాము అయ్యున్నాడు, 1 కొరింథీ. 15:45లో మనము చదువునట్లు, ఆయన స్వయంగా దేవుని శక్తిని కలిగియున్న "చివరి ఆదాము" అయ్యున్నాడు. మరియు దేవుని అసాధారణమైన శక్తి యేసు యొక్క పూర్ణతలో కనుపరచబడింది, ఎందుకంటే ఆయన ఏ పాపము చేయని మానవుడైయ్యాడు, మరియు పాపములో జన్మించని మానవుడైయ్యాడు. మత్తయి 1:19 మరియు 20ని మనము చూసినట్లయితే, యేసు యొక్క ఆత్మ యోసేపు లేక మరియ లేక ఆదాము యొక్క వంశములో నుండి రాలేదుగాని, పరిశుద్ధాత్మ నుండి వచ్చింది. కాబట్టి, ఆయన జీవితము అంతరంగములో నుండి పూర్ణమైనది; ఆయన మానవ శరీరమును మరియు రక్తమును కలిగియుండినను, ఆయన పరిశుద్ధత అంతరంగములో నుండి పరిపూర్ణమైనది. మరియు యేసు పాపములో పడలేదు కాబట్టి ఆయన దేవుని యొక్క సంపూర్ణ స్వరూపమైయున్నాడు, మరియు మానవునిగా ఆయన బలహీనతను అనుభవించినప్పటికీ — హెబ్రీ. 4:15 — పాపము చేయలేదు. ఆయన తన ఆలోచనల ద్వారా పాపము చేయలేదు; ఆయన తన సందేశము ద్వారా పాపము చేయలేదు; ఆయన తన కార్యముల ద్వారా పాపము చేయలేదు. ఆయన తన జీవితకాలమంతా, లోకములో దేవుడు పంపిన మానవునిగా తన పనిని ముగించు వరకు, ఆయన పాపము చేయలేదు. ఇది దేవుని యొక్క పరిపూర్ణమైన స్వరూపమైయున్నది; ఇది యేసు క్రీస్తు ఇచ్చిన పరిపూర్ణమైన జీవితమునకు మాదిరిగా ఉన్నది.
>
> యోహానేస్ ప్రాప్టోవార్సో, Ph.D., అనువాదము

యేసు వలె ఏ ఇతర మానవుడు కూడా దేవునికి ప్రాతినిధ్యం వహించలేడు. అయినను, అష్షూరీయులు నమ్మినట్లు మనము ఛాయలము మాత్రమేగాక, మనము దేవుని యొక్క సంపూర్ణ స్వరూపములమైయున్నాము. మనము ఆయన తరుపున ఇప్పటికీ పాలించుచున్నాము, ఆయన చిత్తమును మోయుచున్నాము, మరియు ఆయన మహిమను ప్రతిబింబించుచున్నాము. మనము వీటిని యేసు చేసినంత పరిపూర్ణముగా చేయలేముగాని, కొంత వరకు ఖచ్చితముగా చేస్తున్నాము. ఇందుమూలముగానే, 1 కొరింథీ. 11:7లో పౌలు ఈ విధంగా చెప్పగలిగాడు.

> పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు (1 కొరింథీ 11:7).

ఇప్పటి వరకు, స్వరూపము మరియు పోలికె అను పదముల యొక్క పదజాలములను పరీక్షించుట ద్వారా, మరియు దేవుని యొక్క పరిపూర్ణమైన స్వరూపముగా యేసు మీద దృష్టిపెట్టుట ద్వారా మన స్థానమును గూర్చి మనము చర్చించాము. ఇప్పుడు మన అధికారమును చూద్దాము.

## అధికారము

లేఖనము మానవులను దేవుని స్వరూపముగా గుర్తించునప్పుడు, అది స్వరూపములుగా మన పాత్రను భూమి మీద మనకు ఇవ్వబడిన అధికారముతో అనుబంధపరుస్తుంది. రాజులు దేవతల తరుపున పాలించారు కాబట్టి వారు దేవతల యొక్క ఉన్నతమైన స్వరూపములైయున్నారు అను పురాతన పశ్చిమ ఆసియా ఆలోచనతో ఇది పొంతన కలిగియున్నది. అయితే లేఖనము ఈ అధికారమును మరియు స్థానమును కేవలం రాజులకు మాత్రమే ఆపాదించదు. మానవులందరు — స్త్రీ పురుషులు, యవ్వనులు మరియు వృద్ధులు, రాజులు మరియు సామాన్యులు — దేవుని యొక్క ఉప-ప్రతినిధులైయున్నారు, లేక సేవక రాజులైయున్నారు, మరియు భూమి మీద ఆయన చిత్తము జరుగునట్లు చూచుట వారి పని. మానవాళిని సృజించుటకు ఇది దేవుడు కలిగియుండిన కారణము, మరియు మనము సృజించబడిన తరువాత ఇది ఆయన మనకు ఇచ్చిన బాధ్యతయైయున్నది. ఆది. 1:27-28ని మరొకసారి వినండి:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని" దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).

ఈ వాక్యభాగము సూచించుచున్నట్లు, దేవుని యొద్ద నుండి మనము పొందుకున్న అధికారములో కనీసం మూడు కోణములు ఉన్నాయి: దేవుని స్వరూపములతో భూమిని నింపుటకు, భూజంతువులన్నిటిని పాలించుటకు, మరియు భూమిని లోపరచుకొనుటకు మనకు అధికారము ఇవ్వబడినది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన సంఖ్యను వృద్ధి చేయుట ద్వారా మనము భూమిని నింపుతాము, తద్వారా లోకమంతటా ఆయన సజీవమైన స్వరూపములను మనము పునరుత్పత్తి చేస్తాము. అనగా, లోకములోని అన్ని భాగములలో మనము నివసించగలము మరియు నివసించాలి, మరియు దేవుని ప్రాతినిధ్య సన్నిధిని మనతో తీసుకొనివెళ్తూ, మనము వెళ్లు ప్రతి చోట మానవ సంస్కృతులను స్థాపించాలి. భూమి మీద ఉన్న సృష్టములన్నిటిని మనము పాలిస్తాము, వాటిని పెంచుతాము, వాటి కొరకు నివాస యోగ్యమైన స్థలములను సిద్ధపరుస్తాము మరియు వాటితో దుర్వ్యవహారం జరుగకుండా వాటిని కాపాడతాము. వ్యవసాయం మరియు భూమి యొక్క ప్రాకృతిక నిధులను జాగ్రత్తగా పాలించుట, దానిని అరణ్య భూమి నుండి అందమైన, జీవముగల తోటగా మార్చుట ద్వారా మనము స్వయంగా భూమిని లోపరచుకుంటాము. వాస్తవానికి, దేవుడు నివసించుటకు యోగ్యమైనదిగా భూగోళమంతటిని మార్చునంత వరకు ఏదెను తోట యొక్క సరిహద్దులను మానవాళి విశాలపరచాలను ఒక సామాన్య ఆలోచనను ఆదికాండము 1 మరియు 2లో మనము చూస్తాము. ఏదెన తోటలో దేవుని యొక్క విశేషమైన సన్నిధి నివసించిన విధముగానే భూమియందంతటా దేవుని విశేషమైన సన్నిధిని నింపుట అంతిమ లక్ష్యమైయుండెను.

దేవుని స్వరూపములుగా మన పాత్ర లేక స్థానము మానవాళి అంతటిని రాజత్వములోనికి హెచ్చిస్తుంది. భూమియందంతటా ఆయన పరిపాలనను స్థాపించు బాధ్యతను దేవుడు మనకు ఇచ్చాడు. మరియు ఆ స్థానము మనకు గొప్ప మర్యాదను ఇస్తుంది. మన*మంతా* రాజులుగాను, రాణులుగాను ఉన్నాము. మరియు మనము ఒకరితో ఒకరము మర్యాదతోను గౌరవముతోను వ్యవహరించాలి.

> ఆదాము హవ్వలు — అనగా మానవాళి — దేవుని పోలికెలో ఆయన స్వరూపమందు సృజించబడ్డారు అని ఆదికాండము 1 స్పష్టము చేస్తుంది. దీనికి అనేక అర్థములు ఉన్నప్పటికీ, ఆదాము హవ్వలు దేవుని స్వరూపమందు చేయబడుటలో కొంత భాగము ఆయన పిల్లలుగా సృజించబడుట అయ్యున్నదను అవగాహనను మనము ఆదికాండము 1వ అధ్యాయములో మరియు కొంత వరకు ఆదికాండము 5వ అధ్యాయములో చూస్తాము. మానవాళి దేవుని యొక్క పిల్లలుగా ఆయనతో ఒక విశేషమైన అనుబంధమును కలిగియున్నది కాబట్టి మిగిలిన సృష్టి అంతటి మీద ఒక ఉన్నతమైన స్థాయి, విశేషమైన యోగ్యత మరియు గౌరవమును కలిగియున్నది. మనము దేవుని యొక్క రాజత్వ కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము, మరియు ఒక గొప్ప, అసాధారణమైన మర్యాదను మరియు యోగ్యతను కలిగియున్నాము.
>
> — రెవ. బిల్ బుర్న్స్

దేవుని సేవక రాజులుగా మనము పొందు మర్యాదను మరియు గౌరవమును గుర్తిస్తూనే, ఇప్పటికీ దేవుడు మనపైన ఉన్నతమైన అధికారిగా ఉన్నాడని మనము గుర్తుంచుకోవాలి. వీటన్నిటిలో మనము ఇప్పటికీ దేవునికి జవాబుదారులమైయున్నాము. ఆయన మన సృష్టికర్త అయ్యున్నాడు; మనము ఆయన సృష్టములమైయున్నాము. ఆయన దేవుడైయున్నాడు; మనము కాదు. మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఆయన మనకు అధికారమును అనుగ్రహిస్తున్నాడు కాబట్టే మనము దానిని కలిగియున్నాము. కాబట్టి, మనకు ఇవ్వబడిన అధికారమును మనము గొప్ప గౌరవముతోను, వినయముతోను ఉపయోగించాలి.

> దేవుని స్వరూపమందు చేయబడుట అంటే ఏమిటో మనము అర్థము చేసుకొనుట చాలా అవసరము. దేవుని స్వరూపమందు చేయబడుట అంటే మనము ఆయన పోలికెలో చేయబడితిమని మరియు మనకు శక్తి ఉన్నదని, మరియు ఆ శక్తితో పాటు మనము దేవునికి ప్రతినిధులుగా ఉన్నామని అర్థము. మనము బాధ్యతగల ప్రతినిధులమైయున్నాము, మరియు దేవుని విషయములో మనము అనుబంధము కలిగియున్నాము, కాని మన పొరుగువారి విషయములో కూడా మనము అనుబంధములను కలిగినవారమైయున్నాము. దేవుని చిత్తప్రకారమైన ఉద్దేశ్యమును అనుసరించి జీవించుటకు మనము వెదకాలి కాబట్టి మనము దేవుని పరిపాలనకు సమర్పించుకోవాలి... అయితే మనము దేవునికి విరోధముగా పాపము చేశాము, మరియు — ఇప్పటికే తెగిపోయిన — ఈ అనుబంధము మరలా నిర్మించబడాలని మనము కోరుచున్నాము. కాబట్టి, దేవుని పరిపాలనకు సమర్పించుకొనుట అనగా, అలా చేయుట ద్వారా మనము సమాజములో దేవుని ప్రతిబింబించగలుగుతాము.
>
> — రెవ. కేనన్ అల్ఫ్రెడ్ సెబహెనె, Ph.D.

భూమి మీద మన పరిపాలన ఎల్లప్పుడు మన గొప్ప దేవుడు మరియు రాజు యొక్క చిత్తమునకు ఆధీనములో ఉంటుంది. కాబట్టి, ఆయన స్వరూపములముగా మన స్థానములో, మన సొంత చిత్తమును ఉపయోగించుటకు మనము ఏనాడు ప్రయత్నించకూడదు. బదులుగా, పరలోకమందు జరుగునట్లు భూమి మీద కూడా దేవుని చిత్తము జరుగునట్లు మనము పని చెయ్యాలి. మరియు ఆయనకు మహిమను కలిగించు విధముగా మనము దీనిని చెయ్యాలి.

మనము కలిగియున్న స్థానమును లేక పదవిని విశదీకరించుట ద్వారా దేవుని స్వరూపముగా మానవాళిని గూర్చి ఇప్పటి వరకు మనము చర్చించాము కాబట్టి, ఇప్పుడు ఆ పాత్రను పోషించుటలో మనకు సహాయము చేయుట కొరకు దేవుడు మనకిచ్చిన గుణములను చూద్దాము.

## గుణములు

దేవుడు మనతో పంచుకొను అనేక గుణముల ద్వారా మానవాళిలో దేవుని స్వరూపమును మనము చూడవచ్చని క్రమబద్ధ వేదాంతశాస్త్రము సంప్రాదాయికముగా బోధిస్తుంది. మన స్థానము దేవుని స్థానమును పోలియున్నదని ఇప్పటికే మనము చూశాము. ఆయన సర్వోన్నతమైన చక్రవర్తిగా ఉన్నాడు, మరియు మనము ఆయన పక్షమున సృష్టిని పాలించుటకు నియమించబడిన సేవక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రాజులమైయున్నాము అయితే మనలో ఆయనను పోలిన గుణములు కూడా చాలా ఉన్నాయి. ఉదాహరణకు, మనము ఆలోచించగలము, తర్కించగలము మరియు ప్రణాళికలను రూపించగలము. మనము నైతిక తీర్పులను చేయగలము. మరియు మనకు అమరమైన ఆత్మలు ఉన్నాయి. ఇప్పుడు, దేవుని గుణములు మన గుణముల కంటే చాలా ఉన్నతమైనవిగాను, పరిపూర్ణమైనవిగాను ఉన్నాయి. అయితే ఆయన స్వరూపములుగా, ఈ విధములుగా మనము ఇప్పటికీ ఆయనను ప్రతిబింబించుచున్నాము.

దేవునిలో మానవులలో సామాన్యముగా ఉన్న మూడు రకముల గుణముల మీద మనము దృష్టిని పెడదాము. మొదటిగా, మన నైతిక లక్షణములను చూద్దాము. రెండవదిగా, మన తార్కిక లక్షణములను చూద్దాము. మరియు మూడవదిగా, మన ఆత్మీయ లక్షణములను చూద్దాము. మన నైతిక లక్షణములతో ఆరంభిద్దాము.

## నైతిక

"నైతిక" అను పదము ఒప్పు మరియు మంచి మరియు తప్పు మరియు చెడుల మధ్య వ్యత్యాసమును చూపగల మన సామర్థ్యమును సూచిస్తుంది. లేఖనము విషయములో, "ఒప్పు" మరియు "మంచి" అను పదములు దేవుడు ఆమోదించు మరియు దీవించు ఆలోచనలను, స్వభావములను మరియు భావనలను సూచిస్తాయి. మరియు "తప్పు" మరియు "చెడు" అను పదములు దేవుడు నిషేధించు మరియు శిక్షించు ఆలోచనలను, స్వభావములను మరియు భావనలను సూచిస్తాయి. మనము దేవుని స్వరూపమందు చేయబడ్డాము కాబట్టి, ఈ విషయముల మీద ఆయన యొక్క దృష్టికోణమును గూర్చి మనకు కొన్ని మెళకువలు ఇవ్వబడినవి. మానవాళి పాపములోనికి పడిపోవుట ద్వారా మన నైతిక వివేకము మీద ప్రభావము పడిన విషయము నిజమే. కాని అది పూర్తిగా ధ్వసం చేయబడలేదు. అంతేగాక, విశ్వాసుల విషయములో, అది పునరుద్ధరణపొందు ప్రక్రియలో ఉన్నది.

ఏదెను తోటలో ఆదాము హవ్వల నైతిక గుణములను గూర్చి ఆలోచించండి. దేవుడు మానవాళిని ఏదెను తోటలో ఉంచినప్పుడు, ఆది. 2:15లో దేవుడు చెప్పినట్లు వారు దానిని సాగుచేసి, దానిని శ్రద్ధగా చూచుకోవాలని వారికి అర్థమైయ్యింది. మరియు ఆ బాధ్యతలు నైతికముగా మంచివని వారు గుర్తించారు. అయితే ఆది. 2:17లో దేవుడు దానిని నిషేధించాడు కాబట్టి, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును వారు తినకూడదు అని కూడా వారు అర్థము చేసుకున్నారు. ఆదాము హవ్వలు ఆ వృక్ష ఫలమును తినుటకు ముందు వారికి మంచి చెడ్డలు తెలియవని కొన్నిసార్లు కొంతమంది క్రైస్తవులు పొరపాటుపడుతుంటారు. కాని ఈ ఆలోచన తప్పు అని స్పష్టముగా ఇవ్వబడినది. ఆది. 3:2-3లో, తనకు ఏమి చేయుటకు *అనుమతి* ఇవ్వబడినదో మరియు ఏమి చేయుట *నిషేధించబడినదో* హవ్వ సర్పమునకు చెప్పగలిగింది.

నిషేధించబడిన పండు తినిన తరువాత ఆదాము హవ్వలు జ్ఞానమును పొందిన మాట వాస్తవమే. కాని లేఖనము దీనిని నైతిక వివేకము దృష్ట్యా వర్ణించలేదు. ఆది. 3:7లో ఇలా చదువుతాము:

> **అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని[8] (ఆది. 3:7).**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇక్కడ "దిగంబరి" అను పదము కేవలం నగ్నత్వమును సూచించదుగాని, అవమానమును మరియు బలహీనతను కూడా సూచిస్తుంది. యెషయా 47:3లో ఇదే పదము ఉపయోగించబడింది, అక్కడ దేవుడు ఇలా సెలవిచ్చాడు:

> నీ కోకయు తీసివేయబడును నీకు కలిగిన యవమానము వెల్లడియగును నేను ప్రతిదండన చేయుచు నరులను మన్నింపను (యెషయా 47:3)

నిషేధించబడిన పండును తినుట ఆదాము హవ్వల యొక్క బలహీనతను బట్టబయలు చేసి వారి జ్ఞానమును పెంపొందించింది. వారు దేవుని యొక్క మంచి దయకు విధేయులై భద్రతను పొందినప్పుడు, ఏ ఒక్కటి కూడా వారిని బెదిరించలేదు లేక వారికి హాని చేయలేదు. అయితే వారి సఫలత మరియు భద్రత పూర్తిగా దేవుని ద్వారా ఇవ్వబడినదని, మరియు కేవలము ఆయన వారిపై దయ చూపుట ద్వారా ఇవ్వబడినదని వారు గ్రహించలేదు. కాబట్టి, వారు పాపము చేసినప్పుడు, వారు ఆయన దైవకృతమును మరియు భద్రతను కోల్పోయే అవకాశం ఉందని వారు గ్రహించలేదు. కాని వారు ఒకసారి పండు తినిన తరువాత, ఈ విషయములు స్పష్టమయ్యాయి. మంచి చెడ్డలను వివేచించు విషయములో వారు ఎక్కువ నేర్చుకోలేదుగాని, వాటి అనుభవము మరియు పరిణామములను గూర్చి మాత్రం మరి ఎక్కువగా నేర్చుకున్నారు. వాస్తవానికి, మానవుల యొక్క నైతిక సామర్థ్యముల విషయానికొస్తే, పాపములో పడుట వాస్తవానికి మన నైతిక వివేకమును తగ్గించింది. తీతు 1:15లో పౌలు ఇలా సెలవిచ్చాడు:

> పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు; వారి మనస్సును వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి (తీతు. 1:15)

మన మనస్సులు మరియు మనస్సాక్షి భ్రష్టమైయ్యాయి కాబట్టి, పతనమైన మానవులు మంచి చెడ్డలను సరిగా విశ్లేషించలేరు. ఈ విషయములో, మనము దేవుని యొక్క బలహీనమైన స్వరూపములమైయ్యాము. అయితే దుర్వార్త అక్కడ ముగించబడదు. మనము నైతికమైన మార్గములలో *కార్యములు* చేయు — దేవునికి ఇష్టమైన పనులను చేయు — సామర్థ్యమును కూడా కోల్పోయాము. తీతు. 1:16లో అవిశ్వాసులను గూర్చి పౌలు ఇలా సెలవిచ్చుట కొనసాగించినట్లు:

> దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు (తీతు. 1:16)

రోమా. 8:7-8లో అతడు ఇలా సెలవిచ్చాడు:

> ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. అది దేవుని ధర్మ శాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు. కాగా శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు (రోమా. 8:7-8).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

లూకా 6:43-45; యోహాను 15:4, 5; మరియు హెబ్రీ. 11:6లతో సహా లేఖనమంతటా మనము ఇలాంటి ఆలోచనలనే చూస్తాము.

> మానవాళి పాపములోనికి పడిపోవుట నేడు మానవులుగా మన నైతిక సామర్థ్యము మీద విశేషమైన ప్రభావమును చూపింది. దానిలోని ఒక ప్రాముఖ్యమైన కోణమును ఆదికాండము 3లోని వృత్తాంతములోనే మీరు చూడగలరు. ఆదాము హవ్వలు పాపము చేసిన తరువాత, వారు ఏమి చేశారు? వారు దేవుని నుండి దాగుకున్నారు. వారు బాధ్యత నుండి తప్పించుకొనుటకు ప్రయత్నించారు. దీనిలో మీరు పాపము యొక్క ప్రభావములను చూడవచ్చు. తరువాత మీరు ఆదికాండము 4ను చదివినట్లయితే, అక్కడ హేబెలు మరియు కయీనుల వృత్తాంతము ఉన్నది, మరియు అక్కడ కయీను తన సహోదరుని చంపినప్పుడు పాపము యొక్క నాశనకరమైన గుణమును మనము చూస్తాము. ఆ తరువాత దానిలో నుండి పుట్టుకొచ్చిన, మానవాళికి చిహ్నమైన కయీను వంశమువారి యొక్క గర్వమును మరియు అహంకారమును చూస్తాము. కాబట్టి, నిజముగా, కేవలం ఆదికాండములో ఉన్న కథనమును చదువుట ద్వారా మాత్రమే ఆదాము పాపము యొక్క ప్రభావము ఎంత లోతుగా ఉన్నదో మనకు అర్థమవుతుంది. మరియు తరువాత లేఖనములో మనము ముందుకు కొనసాగినప్పుడు ఈ విషయము మీద కొన్ని వేదంతశాస్త్ర విశ్లేషణలను కూడా మనము చూస్తాము. దావీదు ఒప్పుకోలును గూర్చిన సుపరిచితమైన 51వ కీర్తనను గూర్చి మీరు ఆలోచన చేసినట్లయితే, అతడు తన తల్లి గర్భమందు రూపించబడుచున్నప్పుడే పాపిగా ఉన్నాడని దావీదు చెబుతున్నాడు. అక్కడ, దావీదు మన పాపపు స్వభావమును మన ఉనికి యొక్క ఆరంభములోనికి జాడ తీస్తున్నాడు అను విషయం మీకు తెలుసా. అది చెడ్డ సాంస్కృతిక ప్రభావముల వలన లేక మరొకదాని వలన మనము జీవితములో తరువాత నేర్చుకున్న విషయము కాదు. అది లోతుగా నాటబడియున్నది... మరియు అది క్రొత్త నిబంధనలో దాని యొక్క సంపూర్ణ పరిపక్వతలోనికి వచ్చింది మరియు దానిని గూర్చిన పరిపూర్ణమైన బోధన ఇవ్వబడినది... ఉదాహరణకు, ఆత్మ లేనివారు దేవుని ఆత్మను గూర్చిన విషయములను అర్థము చేసుకోలేరని పౌలు బోధించుటను మనము — 1 కొరింథీ. 2లో— చూస్తాము. సంపూర్ణముగా శరీరసంబంధులైనవారు, మరియు క్రీస్తు లేకుండా మనము కూడా, దేవునికి ఇష్టమైన కార్యములను ఎందుకు చెయ్యలేమో చెయ్యలేరో రోమా. 8 తెలియజేస్తుంది... పునరుజ్జీవపరచు దేవుని కృప లేకుండా మన పాపముల నుండి ప్రక్కకు మళ్లి దేవునికి ఇష్టమైన కార్యములను చేయు సామర్థ్యతను మనము కలిగియుండలేము.

— డా. డేవిడ్ వాన్ డ్రునెన్

కొన్ని వేదాంతశాస్త్ర సాంప్రదాయములలో, మన నైతిక సామర్థ్యమును కోల్పోవుటను — మన వాస్తవిక నీతి మరియు పరిశుద్ధతలతో సహా — దేవుని యొక్క స్వరూపమును మరియు పోలికెను కోల్పోవుటతో సమానముగా చూస్తారు. అయితే లేఖనము పాపపుతో నిండిన మానవాళిని కూడా దేవుని స్వరూపములు మరియు పోలికె అని సంబోధిస్తుంది. ఉదాహరణకు, మానవులు దేవుని స్వరూపములైయున్నారు కాబట్టి ఆది. 9:6 హత్యను ఖండిస్తుంది. మరియు మనమంతా దేవుని పోలికెలో చేయబడ్డాము కాబట్టి యాకోబు 3:9 ప్రజలను శపించుటకు ఖండిస్తుంది. కాబట్టి, మానవాళిలో దేవుని స్వరూపము మరియు పోలికెకు ఆటంకము కలిగిందిగాని అది పూర్తిగా నాశనమైపోలేదు అని అనేక వేదాంతశాస్త్ర సాంప్రదాయములు తెలియజేస్తాయి.

ఏది ఏమైనా, మానవాళి పాపములోనికి పడిపోవుట మన నైతిక లక్షణములను పాడు చేసింది అని మాత్రం ఇవాంజెలికల్ క్రైస్తవులందరు నమ్ముతారు. కాని విశ్వాసులకు ఒక శుభవార్త ఉన్నది: విశ్వాసముతో మనము క్రీస్తు యొద్దకు వచ్చినప్పుడు, దేవుడు మనలో ఆయన స్వరూపమును నూతనపరచుట మరియు పునరుద్ధరించుట ఆరంభిస్తాడు. ఎఫెసీ. 4:24లో పౌలు వ్రాసినట్లు, విశ్వాసులు:

> నీతి మరియు పరిశుద్ధత విషయంలో యథార్థమైన భక్తిగలవారమై దేవుని పోలికెగా సృష్టింపబడిన నూతన స్వభావమును ధరించుకొనవలెను (ఎఫెసీ. 4:24).

పౌలు వర్ణించిన “నూతన స్వభావము”లో మన నైతిక వివేకము మరియు దేవునికి ఇష్టమైన కార్యములు చేయుటకు మన సామర్థ్యతతో సహా మన అస్తిత్వములోని ప్రతి కోణము ఉంటుంది. మన జ్ఞానము, మన నీతి మరియు మన పరిశుద్ధత అన్ని క్రీస్తులో పునరుద్ధరించబడినవి. మరియు ఈ పునరుద్ధరణ మనలను “దేవుని వలె” మరి ఎక్కువగా చేస్తుంది, తద్వారా మనము ఆయన యొక్క స్పష్టమైన స్వరూపములము కాగలుగుతాము.

మన నైతిక గుణములను గూర్చిన ఈ అవగాహనను మనస్సులో ఉంచుకొని, మన తార్కిక సామర్థ్యతలను చూద్దాము.

## తార్కిక

> మానవులు దేవుని స్వరూపములు అను సిద్ధాంతము రెండు కారణముల వలన మానవుల యొక్క తర్కముతో అనుబంధము కలిగియున్నది. మొదటి విషయము ఏమనగా, మానవాళి యొక్క పతనముతో దేవుని స్వరూపము ఘోరముగా పాడైపోయినప్పటికీ, అది సంపూర్ణముగా నాశనము కాలేదు, కాబట్టి నేడు మనము మన అస్తిత్వములలో దేవుని స్వరూపమును కొంత వరకు కలిగియున్నాము. మనలో తార్కికముగా ఆలోచించు మరియు వ్యవహరించు శక్తిని అర్థము చేసుకొనుట ద్వారా ఈ ఆలోచనను మనము ఉత్తమమైన రీతిలో అవగాహన చేసుకోవచ్చు. మరొక మాటలో, పతనమైన తరువాత కూడా మానవులు స్పష్టమైన ఆలోచన ద్వారా నిర్ణయములు తీసుకోగల సామర్థ్యతను కలిగియున్నారు, మరియు మంచి ఏమిటో, చెడు ఏమిటో వివేచించగల

> సామర్థ్యతను కలిగియున్నారు. మరియు మనము దేవుని ధర్మశాస్త్రముతో సృష్టించబడ్డామని, దేవుని ధర్మశాస్త్రమును గూర్చిన జ్ఞానము మన అస్తిత్వములలోనికి, మన మనస్సులలోనికి మరియు మన మనసాక్షిలోనికి పోయబడింది అను వాస్తవమును గూర్చి ఇది చాలా స్పష్టముగా మాట్లాడుతుంది. కాబట్టి, అపొస్తలుడైన పౌలు దీనిని గూర్చి మాట్లాడుతు అంటాడు, యూదుల వలె అన్యజనులకు ధర్మశాస్త్రము ఇవ్వబడకపోయినప్పటికీ, వారి మనస్సాక్షిలోనికి స్వాభావికముగా — స్వాభావికముగా మనందరిలో — దేవుని జ్ఞానము పోయబడియున్నది కాబట్టి వారు తార్కికమైన నిర్ణయాలను తీసుకోగలరు.
>
> — డా. జయ్ హాలే

మానవులు దేవుని స్వరూపమును కలిగి ఉండుటలో తార్కికముగా ఆలోచన చేయు మరియు సంక్లిష్టమైన భావోద్వేగాలను పొందుపరచు మన సామర్థ్యము కూడా భాగమైయున్నదని సంఘ చరిత్రలో ఆరంభము నుండే క్రైస్తవులు అర్థము చేసుకున్నారు. మానవుల యొక్క తార్కిక సామర్థ్యము యొక్క ప్రాముఖ్యతను ఆది. 2:19, 20లో ఏదెను తోటలో మనము చూడవచ్చు. ఈ వచనములలో, జంతువులకు సరియైన పేర్లను పెట్టుటకు, మరియు భూమిని నింపి లోపరచుకొనుటలో అతనికి సహాయము చేయుటకు వాటి యొక్క సామర్థ్యమును విశ్లేషించుటకు ఆదాము దేవుని స్వరూపముగా అతని అధికారమును ఉపయోగించాడు.

మనము పాపములో పడినప్పుడు ఈ తార్కిక సామర్థ్యములోని కొంత భాగమును మనము కోల్పోయాము, ఇది మానవులు తర్కము లేనివారు మరియు పిచ్చివారు అని తెలుపు ప్రసంగి 9:3 మరియు యిర్మీయా 17:9 వంటి అనేక బైబిలు లేఖనములలో రుజువవుతుంది. దేవుడు మనకు చూపించు మరియు తెలియజేయు విషయములను అర్థము చేసుకొను సామర్థ్యమును కూడా మనము కోల్పోవుటను గూర్చి ఇతర లేఖనభాగములు మాట్లాడతాయి. ఉదాహరణకు, ద్వితీ. 29:2, 3లో దీనిని మనము చూస్తాము, అక్కడ దేవుడు వారి కొరకు చేసిన ఆశ్చర్యకార్యముల యొక్క ప్రాముఖ్యతను ఇశ్రాయేలీయుల యొక్క మనస్సులు అర్థము చేసుకోలేకపోయాయి. మరియు యోహాను 8:43-47లో, అవిశ్వాసులు అబద్ధములకు జనకుడైన అపవాది యొక్క పిల్లలైయున్నారని యేసు వివరించాడు. ఫలితంగా, వారు అబద్ధములను నమ్ముతారు మరియు సత్యమును అంగీకరించుటకు అసమర్థులైయుంటారు. ఎఫెసీ. 4:17-18లో పౌలు ఏమి వ్రాశాడో వినండి:

> కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానముచేత దేవునివలన కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తమ మనస్సు నకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు (ఎఫెసీ. 4:17-18).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాపములోనికి మన పతనము దేవుని దృష్టికోణములో నుండి లోకమును గూర్చి ఆలోచించు మరియు దానిని అర్థము చేసుకొను మన సామర్థ్యమును పాడుచేసింది. కాని అది దానిని పూర్తిగా నాశనం చేయలేదు. అవి ఒకప్పుడు పని చేసిన విధముగా నేడు పని చేయకపోయినను, మనలో ఇప్పటికీ తార్కిక మరియు భావాత్మక సామర్థ్యములు ఉన్నాయి. ఉదాహరణకు, రోమా. 1:19, 20లో మనము నేర్చుకొనునట్లు, దేవుడు ఉన్నాడని తెలుసుకొనగల తార్కిక సామర్థ్యము మరియు ఆయన అదృశ్య లక్షణములలోని మరియు దైవిక స్వభావములోని కొన్ని విషయములను గ్రహించు శక్తి అవిశ్వాసులకు కూడా ఉన్నది.

1509 నుండి 1564 మధ్య కాలములలో నివసించిన జాన్ కెల్విన్, తాను వ్రాసిన *ది ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ది క్రిస్టియన్ రిలీజియన్* అను రచనలో పతనమైన అవిశ్వాసులైన మానవాళిలో ఉన్న తార్కికముగా ఆలోచించు సామర్థ్యములను సమర్థించాడు. రెండవ పుస్తకము, రెండవ అధ్యాయము, 15వ భాగములో అతడు ఇలా వ్రాస్తున్నాడు:

> మానవ మనస్సు ఆదిమ నిజాయితీలో నుండి ఎంత హీనముగా పడిపోయినా మరియు ఎంత భ్రష్టుపట్టిపోయినా, సృష్టికర్త ఇచ్చిన ఉత్తమమైన వరములతో అలంకరించబడింది అని వారిలో కనుపరచబడిన అద్భుతమైన వెలుగు మనకు జ్ఞాపకము చేయాలి. దేవుని ఆత్మ మాత్రమే సత్యమునకు నిధియైయున్నది అని మనము తెలుసుకోగలిగితే, ఆయనను అవమానపరచకుండా, సత్యము ప్రత్యక్షమైనప్పుడు దానిని తిరస్కరించకుండా లేక ఖండించకుండా ఉంటాము.

మరియు విశ్వాసుల కొరకు మరింత ఉత్తమమైన వార్త ఉన్నది. 1 కొరింథీ. 2:11-16లో పౌలు బోధించినట్లు, దేవుడు మనకు తన పరిశుద్ధాత్మను మరియు క్రీస్తు మనస్సును ఇచ్చాడు, తద్వారా దేవుడు అర్థము చేసుకొను విధముగానే మనము వాస్తవికతను మరొకసారి అర్థము చేసుకోగలుగుతాము. అంతేగాక, మన తార్కిక సామర్థ్యముల యొక్క పునరుద్ధరణ మనలో దేవుని స్వరూపము నూతనపరచబడుటలో భాగమైయున్నదని పౌలు కొలస్సయ్యులకు చెబుతున్నాడు. కొలస్సీ. 3:10లో మనము చదువునట్లు:

> మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీనస్వభావమును ధరించుకొని యున్నారు (కొలస్సీ. 3:10).

వాస్తవముగా దేవుని స్వరూపములో, పవిత్రమైన మరియు నిష్కళంకమైన జ్ఞానము ఉండేది. కాని, మనము ఇంతకు ముందు చెప్పినట్లు, మానవాళి పాపములో పడిపోవుట వలన మన జ్ఞానము పాడైపోయింది. మనము క్రీస్తునందు విశ్వాసముంచినప్పుడు, దేవుడు ఆయన స్వరూపములోని ఆ కోణమును మనలో పునరుద్ధరించుట ఆరంభిస్తాడు. ఫలితంగా, మరింత సరిగా మనము ఆలోచించగలుగుతాము మరియు అర్థము చేసుకోగలుగుతాము, తద్వారా మన ఆలోచనలు మరియు తర్కము మరిఎక్కువగా ఆయనతో పొందిక కలిగియుంటాయి.

రక్షణలో పరిశుద్ధాత్మ చేయు కార్యములో అత్యంత అసామాన్యమైన విషయములలో ఒకటి ఏమిటంటే, పరిశుద్ధాత్ముడు ఇంతకు ముందు పాడైపోయిన, పాపములో పతనమైన మరియు పాపము ద్వారా భ్రష్టమైపోయిన మానవుని యొక్క తార్కిక సామర్థ్యమును పునరుద్ధరిస్తాడు మరియు బాగు చేస్తాడు. మరియు ఆ సామర్థ్యమును మరొకసారి బలపరచు, బాగుచేయు, పరిపూర్ణము చేయు దేవుని ఆత్మగా పరిశుద్ధాత్ముడు కార్యము చేస్తాడు. కాబట్టి, సిలువను గూర్చి, క్రీస్తును గూర్చి ప్రకటించినప్పుడు ఒక వ్యక్తి జీవితములోనికి దేవుని కృప వచ్చినప్పుడు, మానవుడు మరొకసారి సరిగా స్పందించుట ఆరంభిస్తాడు మరియు యేసును ప్రభువుగాను, రక్షకునిగాను అంగీకరించుటకు నిర్ణయము తీసుకుంటాడు. ఆ తరువాత కూడా పరిశుద్ధాత్మ అవగాహనను కలిగించు ఆత్మగా, ప్రజలకు ఆలోచించుటలో సహాయము చేయు ఆత్మగా పనిచేస్తాడు, మరియు సమస్తమును గ్రహించు, సమస్తమును ఆలోచించు, సమస్తమును విశ్లేషించు, మరియు సత్యములో దేవుని చిత్తానుసారముగా నడచు శక్తినిస్తాడు.

— రెవ. అగస్ గి. సత్యపుత్ర, అనువాదము

మన నైతిక మరియు తార్కిక గుణములు దేవుని స్వరూపములో భాగములైయున్నాయని చూశాము కాబట్టి, ఇప్పుడు మన ఆత్మీయ గుణములను చూచుటకు సిద్ధముగా ఉన్నాము.

## ఆత్మీయ

దేవునికి భౌతిక శరీరము లేదు కాబట్టి, ఆయన "ఆత్మ"యైయున్నాడని వేదాంతవేత్తలు చెబుతుంటారు. అవును, కాని ఆయన సృష్టముల ఆత్మల వలె పరిమితమైనవాడు కాదు. బదులుగా, ఆయన ప్రాకృతిక ప్రాంతమునకు వెలుపల, లోకాతీతమైన ప్రాంతములలో, భౌతిక శరీరము యొక్క అవసరతలేని స్థలములో నివసిస్తాడు అని అర్థము.

వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం నాల్గవ ప్రశ్నోత్తరము ఈ విషయమునే తెలియజేస్తుంది. "దేవుడు ఎవరు?" అని ప్రశ్నించిన తరువాత, కేటకిజం ఇలా చెబుతూ జవాబిస్తుంది:

దేవుడు ఆత్మయైయున్నాడు.

ఈ నమ్మకమునకు కారణమును యోహాను 4:24 వంటి వాక్యభాగములలో స్పష్టముగా చూస్తాము:

దేవుడు ఆత్మయైయున్నాడు (యోహాను 4:24).

దేవుని ఆత్మీయత దేవుని ఆత్మను గూర్చి మాట్లాడు పాత నిబంధన వాక్య భాగములలో కూడా కనిపిస్తుంది. ఉదాహరణకు, సృష్టియందు దేవుని ఆత్మ జలముల మీద అల్లాడు చుండెను అని ఆది. 1:2



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సెలవిస్తుంది. మందిరమును మరియు దానిలోని అలంకరణములను తయారు చేయుటకు బెసలేలును దేవుని ఆత్మ బలపరచాడని నిర్గమ. 31:3 నివేదిస్తుంది. ఇలాంటి పాత నిబంధన వాక్యభాగములలో, "దేవుని ఆత్మ" అను పదము స్వయంగా ఆత్మ అయ్యున్న దేవుని సూచిస్తుంది.

మనము ఇంతకు ముందు పాఠంలో చూసినట్లు, మానవులలో కూడా ఆత్మీయ భాగము ఉన్నది. దేవుడు మనలను భౌతిక శరీరములతోను మరియు అభౌతిక ప్రాణములు లేక ఆత్మలతోను సృజించాడు. కాబట్టి, మన అమరమైన ఆత్మీయ ఉనికి దేవుడు మనతో పంచుకొను మరొక గుణమైయున్నది. దీనిని మనము ఆది. 2:7లో విశేషముగా చూడవచ్చు, అక్కడ ఆదాము శరీరములోనికి స్వయంగా తన శ్వాసను ఊదుట ద్వారా దేవుడు ఆదాములో ప్రాణమును సృజించాడు.

దేవుడు ఆదామును సృజించుట మానవాళిని దేవుడు చేసిన ఇతర సృష్టముల నుండి ప్రత్యేకించబడినవారిగా చేస్తుంది అని ఇది తెలియజేస్తుంది. ఆది. 1:30 మరియు 7:15 వంటి వాక్యభాగములు, జంతువుల యొక్క జీవితములను ప్రస్తావించుటకు "ప్రాణము" మరియు "ఆత్మ"లకు హెబ్రీ పదములను ఉపయోగిస్తాయి. అయితే కేవలం ఆదాము మాత్రమే దేవుడు సూటిగా తన నాసికారంధ్రములలోనికి శ్వాస ఊదుట ద్వారా తన ప్రాణమును పొందుకున్నాడు. అంతేగాక, దేవుని సృష్టములన్నిటిలో, మన శరీరములు మరణించిన తరువాత మానవులకు మాత్రమే ఆత్మీయ ఉనికి ఉంటుంది అని తెలియజేయబడింది. యోహాను 5:28, 29లో మనము చదువునట్లు, అంత్య దినమున కేవలం మానవులు మాత్రమే పునరుత్థానము చెందుతారు. కేవలం మానవులు మాత్రమే నరకములో నిత్యము శిక్షించబడతారని, లేక నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో నిత్యముండు ప్రతిఫలమును పొందుతారని ప్రకటన 10:11-21:5 తెలియజేస్తుంది.

ఆరంభ శతాబ్దములలో, పంచదగిన గుణములు లేక — దేవునితో మనము పంచుకొను గుణములు — మాత్రమే మనలో ఆయన స్వరూపము యొక్క ప్రాథమిక అంశములైయున్నవని క్రమబద్ధ వేదాంతవేత్తలు తరచుగా బోధించారు. అయితే మనము కలిగిన స్థానము దృష్ట్యా మనము ప్రాథమికముగా ఆయన స్వరూపమును కలిగియున్నామని ఆధునిక బైబిలు పాండిత్యము బయలుపరచింది. ఏది ఏమైనా, దేవుడు మనతో పంచుకొను గుణములు ఆయన స్వరూపములో ఇప్పటికీ ప్రాముఖ్యమైన భాగమైయున్నాయి. మనము పాపములో పడిపోవుట వలన మనలోని ఈ గుణములు పాడైపోయాయి. కాని మనము ఆయన స్వరూపములుగా ఉండలేనంత విధముగా అవి పాడైపోలేదు. సృష్టి మీద ఆయన సేవక రాజులుగా ఉండు స్థానమును ఇప్పటికీ మనము కలిగియున్నాము. ఆయన కృప మరియు సహాయము ద్వారా, భూమి మీద ఆయన చిత్తమును మనము ఇప్పటికీ కొనసాగించగలుగుతాము.

ఇప్పటి వరకు మన పాఠంలో, దేవుని స్వరూపమును మానవులు కలిగియున్న స్థానము లేక పదవిగాను, మరియు మనము కలిగియున్న గుణములుగాను చూశాము. ఇప్పుడు మన చివరి ప్రధానమైన అంశమును చూచుటకు సిద్ధముగా ఉన్నాము: దేవుని స్వరూపములముగా మనము కలిగియున్న అనుబంధములు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# అనుబంధములు

దేవుడు మానవాళిని తన స్వరూపముగా ఉండు స్థానమునకు నియమించినప్పుడు, ఆయన పలు రకముల అనుబంధములను సృష్టించాడు. దేవుడు గొప్ప ప్రభువు లేక చక్రవర్తి అయ్యాడు, మరియు మానవాళి ఆయన సామంతగా లేక సేవక రాజులుగా ఆయనను సేవించుట ఆరంభించింది. మానవులు ఒకరితో ఒకరు సాటి-నాయకులుగా అనుబంధపరచుకొనుట ఆరంభించారు. మరియు మిగిలిన సృష్టి అంతా మానవుల పరిపాలన యొక్క ఆధీనములో ఉంచబడింది.

దేవుని స్వరూపములముగా మన అనుబంధములను మూడు భాగములలో పరిశీలన చేద్దాము. మొదటిగా, దేవునితో మన అనుబంధమును పరిగణిద్దాము. రెండవదిగా, ఇతర మానవులతో మన అనుబంధమును పరీక్షిద్దాము. మరియు మూడవదిగా, సృష్టితో మన అనుబంధము మీద దృష్టి పెడదాము. ముందుగా దేవునితో మన అనుబంధమును చూద్దాము.

## దేవుడు

మనము ఇంతకు ముందు పాఠంలో చూసినట్లు, దేవుడు మానవాళిని సృజించినప్పుడు వారితో ఆయన నిబంధన అనుబంధమును స్థాపించాడు. ఈ అనుబంధము ఒక గొప్ప రాజు లేక ప్రభువు — ఈ సందర్భములో, దేవుడు — మరియు ఒక సామంత లేక సేవక రాజుతో — ఈ సందర్భములో, మానవాళి — చేయు ఒక పురాతన పశ్చిమ ఆసియాలోని ఒడంబడికను ప్రతిబింబిస్తుంది. విశేషముగా, మానవాళితో దేవుని నిబంధన పురాతన పశ్చిమ ఆసియా ఒడంబడికలలో భాగమైన మూడు లక్షణములను కనుపరుస్తుంది: ప్రభువు సామంత పట్ల చూపు దయ, సామంత యొద్ద నుండి ప్రభువు ఆశించు స్వామిభక్తి, మరియు సామంత యొక్క స్వామిభక్తి లేక స్వామిద్రోహము వలన కలుగు పరిణామాలు. పురాతన పశ్చిమ ఆసియా నిబంధనలు తరముల తరబడి కొనసాగినట్లే, మానవాళితో దేవుని యొక్క నిబంధన కూడా మన తరములన్నిటిలో కొనసాగుతుంది.

ఆయన స్వరూపములుగా ప్రత్యేకముగా మన పాత్ర విషయములో దేవునితో మనము కలిగియున్న నిబంధనా అనుబంధములోని మూడు విషయములను మనము చూద్దాము: మొదటిగా మనము కలిగియున్న దేవుని స్వభావమును ప్రతిబింబించు బాధ్యత; రెండవదిగా, మనము కలిగియున్న శుద్ధమైన ఆరాధనను ప్రోత్సహించు బాధ్యత; మరియు మూడవదిగా, మనము కలిగియున్న దేవుని రాజ్యమును నిర్మించు బాధ్యత. దేవుని స్వభావమును ప్రతిబింబించుటకు మనకు ఇవ్వబడిన పిలుపుతో ఆరంభిద్దాము.

### దేవుని స్వభావమును ప్రతిబింబించుట

అబద్ద దేవతలు మరియు పురాతన పశ్చిమ ఆసియాలోని రాజుల యొక్క ప్రతిమల వలె, నిజమైన దేవుని స్వరూపములు కనిపించిన ప్రతి చోట ఆయన స్వభావమును ప్రతిబింబించాలి. మరియు దేవుని స్వభావము సంపూర్ణంగా శుద్ధమైనది, పరిశుద్ధమైనది మరియు నీతిగలది. ఫలితంగా, ఆయన

మానవ స్వరూపములు కూడా సంపూర్ణముగా శుద్ధమైనవిగాను, పరిశుద్ధమైనవిగాను మరియు నీతిగలిగినవిగాను ఉండవలెను. 1 పేతురు 1:15-16లో పేతురు ఇలా వ్రాశాడు:

> “నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని” వ్రాయబడియున్నది… మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి (1 పేతురు 1:15-16).

హెబ్రీ పత్రిక రచయిత, హెబ్రీ 12:14లో ఈ క్రింది విధంగా చెబుతున్నాడు:

> అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ. 12:14).

అవును, పతనమైన మానవులమైన మనము మన సొంత యోగ్యతతో సంపూర్ణముగా పరిశుద్ధులమైయుండలేము. దేవుని ఎదుట నిలిచియుండుట కొరకు మనము పూర్తిగా క్రీస్తు యొక్క సంపూర్ణమైన పరిశుద్ధత మీద ఆధారపడతాము. అయినప్పటికీ, మన జీవితములలో ఆయన ఆజ్ఞలను పాటించుట ద్వారా పరిశుద్ధతను అన్వేషించాలని దేవుడు కోరుతున్నాడు.

> వాస్తవానికి, దేవుని నైతిక ధర్మశాస్త్రము, పది ఆజ్ఞలు, దేవుని స్వభావమును ప్రతిబింబిస్తాయని నేనంటాను. దేవుడు ఎలా ఉంటాడో అవి మనకు తెలియజేస్తాయి. కాబట్టి, అవి దేవునికి మాత్రమే సాధ్యమైన చెక్క నియమములు కావు. “వారికి హత్య చేయమని చెప్పాలా లేక హత్య చేయకూడదని చెప్పాలా?” అని దేవుడు వాదించలేదు. ఆరవ ఆజ్ఞలో “నరహత్య చేయవద్దని” దేవుడు చెప్పాడు, ఎందుకంటే ప్రాథమికముగా దేవుడు హంతకుడు కాదు. దీనిని మీరు బల్లగుద్ది చెప్పవచ్చు. “నరహత్య చేయవద్దని” ఆయన సెలవిచ్చాడు, కాని “అమాయకులైన మానవుల జీవితములను మనమంతా గౌరవించాలని” మనము చెప్పవచ్చు. దేవుడు చేసేది ఇదే. దేవునికి ఇదే ఇష్టం. లేక ఆజ్ఞ వ్యభిచరించవద్దని సెలవిస్తుంది. దీనిని కూడా మీరు బల్లగుద్ది చెప్పవచ్చు. “మీరు సన్నిహితులుగా ఉండువారికి నమ్మకముగా ఉండండి.” కాని, ఎందుకు? ఎందుకంటే అది దేవునికి ఇష్టము. కాబట్టి, దేవుని ఆజ్ఞలు ఆయన ఎవరో మరియు ఆయనకు ఏమి ఇష్టమో తెలియజేస్తాయి కాబట్టి, మనము దేవుని లోకములో జీవిస్తున్నాము కాబట్టి, మరియు మనము ఆయన వలె ఉండుటకు, ఆయన వలె పని చేయుటకు దేవుని స్వరూపములుగా చేయబడ్డాము కాబట్టి, మీరు ఒప్పుకుంటే — స్వరూపములుగా మనము ఒప్పుకోవాలంతే — దేవుని నైతిక ధర్మశాస్త్రమును గూర్చి మనము మాట్లాడుతున్నట్లయితే, దేవుని ధర్మశాస్త్రము మనకు అనుబంధపరచబడకపోవుట మరియు మనకు అన్వయించబడకపోవుట సాధ్యము కాదు అని మనము చెప్పవచ్చు.
>
> — డా. డేవిడ్ డబ్ల్యు. జోన్స్

విచారకరముగా, దేవునికి విధేయులమై, ఆయన నిబంధన ఆజ్ఞలను పాటించుటకు మనము ఎంత గట్టిగా ప్రయత్నించినా — ఆయనకు నమ్మకముగా ఉండుటకు మనము ఎంత ప్రయత్నించినా — మనము ఎల్లప్పుడు విఫలమవుతుంటాము. ప్రసంగి. 7:20; రోమా. 7:18, 19 మరియు 8:3; మరియు గలతీ. 5:17లో లేఖనము దీనిని స్పష్టము చేస్తుంది. అపొస్తలుడైన యోహాను 1 యోహాను 1:8, 10లో ఇలా వ్రాస్తున్నాడు:

> మనము పాపములేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు... మనము పాపము చేయలేదని చెప్పుకొనినయెడల, ఆయనను అబద్ధికునిగా చేయువార మగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు (1 యోహాను 1:8, 10).

పరిపూర్ణులుగా ఉండుటకు మనము కలిగియున్న అసమర్థత యొక్క సారాంశమును వెస్ట్మినిస్టర్ లార్జర్ కేటకిజంలోని 149 ప్రశ్నకు జవాబు ఇస్తుంది.

> ఏ మానవుడు కూడా తన సొంత శక్తితో, లేక తన జీవితములో పొందిన ఏ కృప ద్వారా కూడా దేవుని ఆజ్ఞలను పరిపూర్ణముగా పాటించుట సాధ్యము కాదు; కాని అనుదినము ఆలోచన, మాట మరియు కార్యము ద్వారా మనము వాటిని ఉల్లంఘిస్తాము.

క్రీస్తు మినహా ఏ దేవుని స్వరూపము కూడా ఈ జీవితములో ఆయన స్వభావమును ప్రతిబింబించలేనప్పటికీ, మనము పూర్ణ మనస్సుతో పరిశుద్ధతను మరియు నీతిని వెదక బద్ధులమైయున్నాము. మరియు దేవుని కృపలో, ఆ ప్రక్రియ ద్వారా మనము ఆయన యొక్క స్పష్టమైన స్వరూపములము కాగలుగుతున్నాము. ఇందుమూలముగానే 2 కొరింథీ. 3:18లో పౌలు ఈ విధంగా వ్రాయగలిగాడు:

> మన మందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము (2 కొరింథీ. 3:18).

మనము కలిగియున్న దేవుని స్వభావమును ప్రతిబింబించు బాధ్యత దృష్ట్యా దేవునితో మన అనుబంధమును చూశాము కాబట్టి, ఇప్పుడు మనము కలిగియున్న శుద్ధమైన ఆరాధనను ప్రోత్సహించు బాధ్యతను చూద్దాము.

## శుద్ధమైన ఆరాధనను ప్రోత్సహించుట

మానవులు దేవుని యొక్క నిజమైన స్వరూపములైయున్నారు అను వాస్తవము విగ్రహములు మరియు ఇతర మానవేతర ప్రాతినిధ్యములు ఆయన యొక్క అబద్ధ స్వరూపములైయున్నవి అని తెలియజేస్తుంది. చెక్కబడిన ప్రతిమలను ఉపయోగించి ఆయనను ఆరాధించుట ద్వారా దేవునికి

ఘనతను కలిగించమని పతనమైన మన జ్ఞానము సూచించునప్పటికీ, లేఖనము ఈ ఆలోచనను తిరస్కరిస్తుంది. యెహోవాను ఆరాధించుటకు ఇశ్రాయేలు కొరకు అతడు బంగారు దూడను చేసినప్పుడు, నిర్గమకాండము 32లో అహరోను ఇదే పాపమును చేసియుంటాడు. మరియు నిర్గమ. 20:3లో, పోయబడిన లేక చెక్కబడిన ప్రతిమలను దేవుడు తిరస్కరించినప్పుడు, దృశ్యమైన రూపకముల ద్వారా ఆయనను ఆరాధించుటను దేవుడు స్పష్టముగా నిషేధించాడు. ద్వితీ. 4:15-19లో బహుశ ప్రతిమలను ఉపయోగించుటను నిషేధిస్తు మోషే ఇలా వ్రాశాడు:

> హోరేబులో యెహోవా అగ్నిజ్వాలల మధ్య నుండి మీతో మాటలాడిన దినమున మీరు ఏ స్వరూపమును చూడలేదు. కావున మీరు చెడిపోయి భూమి మీదనున్న యే జంతువు ప్రతిమనైనను... విగ్రహమును మీకొరకు చేసికొనకుండునట్లును... మీరు బహు జాగ్రత్తపడుడి (ద్వితీ. 4:15-19).

దేవుడు వారి ఆరాధనలోని శుద్ధతను భద్రపరచుటకుగాను తనను తాను భౌతిక రూపములో బయలుపరచుకోలేదు అని మోషే తన శ్రోతలకు జ్ఞాపకము చేసాడు. దేవునితో ఇశ్రాయేలు యొక్క అనుబంధమును అతడు శుద్ధమైనదిగాను, తమ చుట్టూ ఉన్న దేశములలోని విగ్రహారాధికుల వేదాంతశాస్త్రము మరియు ఆచారముల ద్వారా కలుషితము కాకుండా ఉంచాలని కోరాడు. దేవుడు ఏ విధమైన వస్తువులోను ఆత్మీయముగా పరిమితము చేయబడలేడని, లేక అట్టి వస్తువుల ద్వారా దేవుని ఘనపరచుట సాధ్యము కాదని, లేక వాటి ద్వారా వారు ఆయన ఆమోదమును మరియు సహాయమును పొందలేరని వారు ఆలోచించాలని అతడు కోరాడు. దేవుడు సత్య దేవుడైయున్నాడు, మరియు దేశములలోని అబద్ధ దేవతల వలె ఆయనతో వ్యవహరించకూడదు.

> పురాతన పశ్చిమ ఆసియాలోని సంస్కృతులలో వలె మనము దేవుని ఆరాధించాలని ఆయన కోరాడని నేననుకొనుటలేదు, కాని మనము ప్రతిమలను ఆరాధించాలని వారు కోరారు. దేవుడు ఒక ప్రతిమ కాదు; ఆయన వ్యక్తిత్వమైయున్నాడు. వాస్తవానికి, ఆయన మూడు వ్యక్తిత్వములలో ఉన్నాడని కాలక్రమములో మనము కనుగొన్నాము: తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు. అయితే, ఒక ప్రతిమను ఆరాధించుట ఒకసారి మనము మొదలుపెడితే, మనలో ఉత్తమమైన లక్షణములని మనము తలంచువాటిని ఆ ప్రతిమకు ఆపాదించుట ఆరంభిస్తాము. కాబట్టి, చివరికి, ఆ ప్రతిమ ద్వారా మనలను మనము ఆరాధించుకుంటాము.
>
> — డా. మ్యాట్ ఫ్రీడెమాన్

ఆయన స్వరూపములమైన మనము దేవుని స్వభావమును ప్రతిబింబించాలని మరియు శుద్ధమైన ఆరాధనను ప్రోత్సహించాలని దేవునితో మన నిబంధన అనుబంధము కోరుతున్నట్లు ఇప్పటి వరకు మనము చూశాము. ఇప్పుడు మనము కలిగియున్న దేవుని రాజ్యమును కట్టు బాధ్యతను చూద్దాము.

## దేవుని రాజ్యమును కట్టుట

ఆది. 1:28లో, "భూమిని నింపమని" దేవుడు మానవాళిని ఆజ్ఞాపించినప్పుడు, లోకములో ప్రతి చోట ఆయన స్వరూపములను ఉంచమని దేవుడు మనలను సూచించాడు. మనము ఇంతకు ముందు చూసినట్లు, రాజుల యొక్క దయను మరియు గొప్పతనమును ప్రజలకు జ్ఞాపకము చేయుటకు, రాజులకు విధేయులగునట్లు ప్రజలను ప్రోత్సహించుటకు, మరియు రాజులు తమ ప్రజల మధ్య నివసించుచున్నారని చూపుటకు పురాతన కాలములోని రాజులు తమ రాజ్యములలో పలు చోట్ల వారి ప్రతిమలను నిలబెట్టేవారు. అదే విధముగా, మానవులు లోకమంతట వ్యాప్తి చెందుచుండగా, వారు వెళ్లిన ప్రతిచోట దేవుడు పాలించుచున్నాడని వారు కనుపరచేవారు. అయితే ఈ ప్రదర్శన కేవలం చిహ్నాత్మకమైనది మాత్రమే కాదు. మానవులు దేవుని యొక్క ఉప-ప్రతినిధులు లేక సేవక రాజులు కూడా అయ్యున్నారు కాబట్టి, మనము వెళ్లిన ప్రతి చోటికి ఆయన పరిపాలనను మనతో కూడా తీసుకొని వెళ్తాము. కాబట్టి, ఆది. 1:28లో ఆజ్ఞాపించబడినట్లు మనము "భూమిని లోపరచుకొను" ప్రతిసారి, మన కొరకు నియమించబడిన ఆ పనిని చేస్తున్నాము.

ఇప్పుడు, లోకములో దేవుని రాజ్యము మాత్రమే లేదని మనము గుర్తించాలి. దేవునికి ప్రధానమైన వ్యతిరేకత సాతాను రాజ్యము నుండి వస్తుంది. పతనమైన మానవులందరు ఈ విరోధి రాజ్యములో జన్మిస్తారు. మరియు క్రీస్తునందు మనము విశ్వాసముంచు వరకు, మనకు తెలిసినా, తెలియకపోయినా మనము దేవుని రాజ్యముతో అనేక విధాలుగా సంఘర్షిస్తూ ఉంటాము. ఎఫెసీ. 2:1-2లో పౌలు చెబుతున్నట్లు:

> మీ అపరాధములచేతను పాపములచేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడ బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి (ఎఫెసీ. 2:1-2).

అయినప్పటికీ, దేవుని రాజ్యమును నిర్మించు బాధ్యత మానవులందరికీ ఇవ్వబడినది. దీనికి భిన్నముగా విరోధి రాజ్యమును కట్టువారు రాజద్రోహులుగా పరిగణించబడతారు.

దేవుని స్వరూపములుగా మన అనుబంధములను దేవుని దృష్ట్యా పరిగణించాము కాబట్టి, ఇప్పుడు ఇతర మానవుల దృష్ట్యా చూద్దాము.

# మానవులు

దేవుని స్వరూపములో సృజించబడుట ఇతర మానవులతో మనము కలిగియుండు అనుబంధముల మీద అనేక విధాలుగా ప్రభావము చూపుతుంది. అయితే ఈ పాఠంలో మన ఉద్దేశ్యముల కొరకు, కేవలం రెంటిని మాత్రమే ప్రస్తావిద్దాము: ప్రజలతో గౌరవముగా వ్యవహరించు బాధ్యత, మరియు న్యాయమును జరిగించుట యొక్క ప్రాముఖ్యత. ముందుగా మానవుల గౌరవమును చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## గౌరవము

తల్లిదండ్రులు తమకు పుట్టిన బిడ్డ యొక్క చిత్రములను తమ కుటుంబ సభ్యులకు పంపారని ఊహించండి. కొంతమంది కుటుంబ సభ్యులు ఆ పసిబిడ్డను చూసి ముచ్చటపడి, ఆ చిత్రములను తమ గృహములలో గోడకు తగిలించారు. ఇతరులు తమ స్నేహితులకు చూపుటకు తమ పర్సులలో పెట్టుకున్నారు, ఇంకొందరు వాటిని జాగ్రత్తగా కాపాడుటకు ఆల్బమ్లలో భద్రపరచారు. కాని కొంతమంది కుటుంబసభ్యులు ఆ పసిబిడ్డను అగౌరవపరచి, ఆ చిత్రములను చింపివేసి, చెత్తకుప్పలో పడవేశారు. సరే, తమ పసిబిడ్డ చిత్రములను చింపు అట్టి అగౌరవమును చూపిన ప్రజలను బట్టి తల్లిదండ్రులు ఎంత మనస్తాపం చెందుతారో మీరు ఊహించవచ్చు. మానవులలో దేవుని స్వరూపము విషయములో కూడా ఇదే నిజమైయున్నది. ప్రతి మానవుడు ఆయన స్వరూపమును కలిగియున్నాడు కాబట్టి, ఆయనకు ప్రతి మానవుడు విలువైనవాడే. అనగా ప్రతి మానవుడు గౌరవమునకు మరియు మర్యాదకు అర్హుడు.

ప్రతి మానవుడు దేవుని స్వరూపమును కలిగియున్నాడని ఆది. 1:27, 28 మరియు 5:1-3 బోధిస్తాయి. మనలను ఒకరి నుండి మరియొకరిని వ్యత్యాసపరచు స్త్రీ పురుష, వయస్సు, జాతి, ధనము, సామాజిక స్థితి, ఆరోగ్యము, సామర్థ్యములు, రూపు, లేక ఏ ఇతర భేదములు లేకుండా ఇది సత్యమైయున్నది. అవును, మన గుణములు దేవునిని అనేక స్థాయిలలో ప్రతిబింబించవచ్చు. అయితే ఒకనితో గౌరవము మరియు మర్యాదతో వ్యవహరించునంతగా ప్రతి మానవుడు దేవుని స్వరూపమును కలిగియున్నాడు. ప్రతి మానవుడు ఏదో ఒక విధముగా దేవునికి ప్రాతినిధ్యం వహిస్తాడు. మరియు దేవుని ప్రతినిధులతో దుర్వ్యవహారం చేయుట అంటే, స్వయంగా దేవుని హేళన చేయడమే అవుతుంది.

> ఆదికాండము 1వ అధ్యాయము ప్రకారం, దేవుడు మనలను తన స్వరూపమందు సృజించాడు అనునది మానవుల గుర్తింపులో ఒక ప్రధానమైన సత్యముగా ఉన్నది. కాబట్టి ఏదో ఒక విధముగా, మానవులందరు కూడా దేవుని ప్రతిబింబించుటకు మరియు ఈ లోకములో ఆయనకు ప్రాతినిధ్యం వహించుటకు చేయబడ్డారు. ఇది మానవులందరి విషయములో వాస్తవమైయున్నది, మరియు మనము కలుసుకొను ప్రతి మానవునితో ఎలా వ్యవహరించాలి అను విషయము కొరకు ఇది కొన్ని అద్భుతమైన నైతిక పరిణామాలను ఇస్తుంది. ఒకవేళ, మానవులందరు దేవునికి ప్రతినిధులైతే, మనము ఇతర మానవులతో వ్యవహరించు విధానము దేవునితో మనము కలిగియున్న అనుబంధమును సూచిస్తుంది. ఎంత వరకు అంటే, ఒకవేళ మనము ఇతర మానవులను గౌరవిస్తే, వారి సృష్టికర్తయైన దేవుని గౌరవిస్తున్నట్లే. మరియు ఇతర మానవులను అగౌరవపరచి, గాయపరచి, దుర్భాషలాడితే, మనము దేవుని అగౌరవపరచినట్లే. కాబట్టి, ఉదాహరణకు, ఆదికాండము 9:6లో నరహత్య అను పాపమునకు మరణశిక్ష విధించబడింది, ఎందుకంటే మానవులు దేవుని స్వరూపమందు చేయబడ్డారు. కాబట్టి, హత్య చేయబడిన వ్యక్తి దేవుని స్వరూపమును కలిగియున్నవాడు, మరియు ఆ దేవుని స్వరూపమును కలిగియున్నవాని మీద దాడి చేయుట ద్వారా, మీరు దేవుని మీద దాడిచేయుచున్నారు. మనము ఒకరినొకరము దూషించుకొనకూడదని యాకోబు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> 3:9 తెలియజేస్తుంది. కాబట్టి, ఇక్కడ, శారీరిక దాడిని గూర్చి కాదుగాని, మాటల దాడిని గూర్చి వ్రాయబడినది, ఎందుకంటే మానవులు దేవుని పోలికెలో చేయబడ్డారు. అవే మాటలు ఉపయోగించుట లేదుగాని, సామెతలు 14:31లో మనము ఇలా చదువుతాము:
>
> దరిద్రుని బాధించువాడు వాని సృష్టికర్తను నిందించువాడు, బీదను కనికరించువాడు [దేవుని] ఘనపరచువాడు (సామెతలు 14:31).
>
> కాబట్టి, ఇక్కడ ఆర్థిక దోపిడీని గూర్చి వ్రాయబడింది. అది శారీరికమైనది లేక మాటలతో కూడినది లేక ఆర్థికమైనది, ఏదైనా కావచ్చు, నియమము మాత్రం చాలా స్పష్టముగా ఉంది: దేవుని స్వరూపములను కలిగియున్నవారితో మనము వ్యవహరించు విధానము స్వయంగా దేవుని పట్ల మన వైఖరిని మరియు ప్రతిస్పందనను తెలియజేస్తుంది. ఈ వాక్యభాగములన్నిటిలో మనము గమనించవలసిన ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, మానవాళి కొరకు ఉపయోగించిన పదజాలము సాధారణమైనదిగా ఉన్నది. ఇది కేవలం దేవుని నిబంధన ప్రజలకు మాత్రమే పరిమితము చేయబడలేదు; ఇది మానవాళి అంతటిని గూర్చినది. కాబట్టి, ఏ జాతియైనా కావచ్చు, స్త్రీ పురుషులలో ఎవరైనా కావచ్చు, ఎలాంటి సామాజిక-ఆర్థిక స్థితి అయినా కావచ్చు, ఆస్తికుడు కావచ్చు లేక నాస్తికుడు కావచ్చు, నైతికమైన వ్యక్తి కావచ్చు లేక అనైతికమైన వ్యక్తి కావచ్చు, ప్రతి మానవుడు దేవుని స్వరూపమును-మోయువారైయున్నారు, కాబట్టి వారు మర్యాద మరియు గౌరవమునకు అర్హులైయున్నారు, మరియు వారితో మనము వ్యవహరించు విధానము దేవుని పట్ల మన వైఖరిని సూచిస్తుంది.
>
> — డా. స్టీవెన్ సి. రాయ్

మానవులందరి యొక్క గౌరవమును గుర్తించుటతో పాటుగా, న్యాయమును జరిగించుట కూడా ప్రాముఖ్యమైయున్నది.

## న్యాయము

దేవుని స్వరూపములందరి కొరకు మనము న్యాయమును జరిగించాలని లేఖనము సూటిగా ఆజ్ఞాపిస్తుంది. మానవులందరు దేవుని స్వరూపములుగా సృజించబడ్డారు అను విషయము ఆధారంగా ఆది. 9:5 నరహత్యను నిషేధిస్తుంది; మరియు ఇదే కారణము చేత యాకోబు 3:9 ప్రజలను శపించుటను నిషేధిస్తుంది. దేవుని రాజ్యమును చూచుట ద్వారా కూడా న్యాయమును జరిగించుట యొక్క ప్రాముఖ్యతను మనము చూడగలము. ఆయన రాజ్యమును నిర్మించుటకు దేవుడు మానవజాతిని నియమించినప్పుడు, ఆయన నిబంధన ధర్మశాస్త్రమును ఆచరించమని, మరియు ఆ నియమమును సరిగాను మరియు న్యాయముగాను ఉపయోగించమని మనకు ఆజ్ఞాపించాడు.

దేవుని సేవక రాజులుగా మన పాత్ర న్యాయమును కాపాడు బాధ్యతను మనకు ఇస్తుంది అని చూచుటకు ఉత్తమమైన మార్గములలో ఒకటి, మంచి రాజులను గూర్చి లేఖనము ఏమి సెలవిస్తుందో చూచుట. ఉదాహరణకు, 2 దిన. 9:8లో, షేబా దేశపు రాణి సొలొమోను రాజును ఈ విధంగా ప్రసంసించింది:

> నీ దేవుడైన యెహోవా సన్నిధిని నీవు రాజువై ఆయన సింహాసనముమీద ఆసీనుడవై యుండునట్లు నీయందు అనుగ్రహము చూపినందుకు నీ దేవుడైన యెహోవాకు స్తోత్రములు కలుగునుగాక. ఇశ్రాయేలీయులను నిత్యము స్థిరపరచవలెనన్న దయాలోచన నీ దేవునికి కలిగియున్నందున నీతి న్యాయములను జరిగించుటకై ఆయన నిన్ను వారిమీద రాజుగా నియమించెను అని చెప్పెను (2 దిన. 9:8).

మంచి రాజులు "యెహోవా సన్నిధిని పాలిస్తారని," అనగా ఆయన వారికిచ్చిన అధికారమును ఉపయోగిస్తారని షేబా దేశపు రాణి సరిగానే చెప్పింది. మరియు న్యాయమును, నీతిని జరిగించుటకు వారు ఈ అధికారమును ఉపయోగిస్తారు. మానవులంతా సొలొమోను పోషించిన పాత్రను పోలిన పాత్రనే పోషిస్తారు కాబట్టి, మన తోటి మానవుల కొరకు న్యాయమును జరిగించు బాధ్యత మనకు కూడా ఇవ్వబడినది.

రానున్న మెస్సీయ లేక క్రీస్తును గూర్చి — దేవుని భూలోక రాజ్యము మీద ఉన్నతమైన రాజు, మరియు ఆయనకు యేసు అను పేరు — యెషయా ఇచ్చిన వివరణలో కూడా న్యాయమును గూర్చి ఇదే విధమైన భాషను మనము కనుగొంటాము. యెషయా 42:1-4 ప్రకారం:

> … అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును… అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును. భూలోకమున న్యాయము స్థాపించువరకు అతడు మందగిలడు నలుగుడుపడడు ద్వీపములు అతని బోధకొరకు కనిపెట్టును (యెషయ 42:1-4).

సొలొమోను మరియు యేసు యొక్క ఉదాహరణలు చూపునట్లు, మానవులందరి కొరకు న్యాయమును జరిగించుట దేవుని స్వరూపములుగా మనందరి పాత్ర అయ్యున్నది.

దేవునితో మరియు ఇతర మానవులతో మన అనుబంధములను ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మిగిలిన సృష్టి అంతటి మీద దృష్టిపెడదాము.

## సృష్టి

సృష్టితో మన అనుబంధము ఆది. 1:27-28లో వర్ణించబడింది. ఈ సుపరిచిత వచనములను మరొకసారి వినండి:

> దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని

> ఆశీర్వదించెను; ఎట్లనగా "మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27-28).

దేవుని స్వరూపములుగా, మానవులు సృష్టిని పాలించుచున్నారు. భూమిని నింపి, లోపరచుకొని, దానిలోని సృష్టములను పాలించుట మన బాధ్యత అయ్యున్నది. వేదాంతవేత్తలు చాలాసార్లు ఈ బాధ్యతను "సాంస్కృతిక ఆజ్ఞ" అని పిలుస్తారు, ఎందుకంటే ఈ బాధ్యతలో మనము అరణ్యమును తోటగా మార్చుతూ, భూమి మీద ప్రతి చోట మానవ సంస్కృతులను మరియు సమాజములను స్థాపిస్తూ లోకమును సాగుచేస్తాము. అయితే దీనిలో ఖచ్చితముగా ఏమేమి ఉన్నాయి?

> నేను ఆదికాండము 1 మరియు 2ను చూసి మనకు ఇవ్వబడిన బాధ్యతలను గూర్చి ఆలోచించినప్పుడు, అవి రెండు శ్రేణులలో విభజించబడినట్లు అనిపిస్తాయి. ఒక వైపున, "ఫలించి, అభివృద్ధి చెంది భూమిని నిండించమని" దేవుడు చెబుతున్నాడు. మరికొందరు మానవులకు జన్మనిచ్చుట, మరియు దేవుడు సృజించిన సృష్టిలో ఒక విధముగా ఉప-సృష్టికర్తలుగా ఉండుట ఒక అద్భుతమైన ఆజ్ఞ అయ్యున్నది. మనకు ఇవ్వబడిన రెండవ ఆజ్ఞ, లేక రెండవ పని ఏమనగా, సృష్టిని సాగుచేయుట, దేవుని మహిమ కొరకు దానిని సాగుచేయుట — ఆదికాండములోని ఆ అధ్యాయములలో "లోపరచుకొనుట" అని చెప్పబడింది. కాబట్టి పునరుత్పత్తి చేయమని మాత్రమే, వృద్ధి చెందమని మాత్రమే మనకు తెలియజేయబడలేదుగాని, మానవులుగా మనము ఎదుగుచుండగా, దేవుడు చేసిన సృష్టి మీద మనము శ్రద్ధ వహించాలి. సృష్టిలో మనము ఒక కొనసాగు క్రమమును తీసుకొని రావాలి, సృష్టిలో మనము ఫలములను ఫలించాలి, మనము భూమిని దున్ని, దానిని భద్రపరచాలి. మనలను తన స్వరూపమందు చేసి, ఆయన మనకు ఇచ్చిన లోకములో సృష్టించుటను కొనసాగిస్తూ మనలో సృష్టించు ఆశను ఉంచిన దేవుని నుండి ఆ సృష్టించు ప్రేరణను పొందాలి.
>
> రెవ. డా. జాన్ డబ్ల్యు. యేట్స్

ఆది. 2:8లో, దేవుడు ఏదెనులో ఒక తోటను నాటాడని మనకు తెలియజేయబడింది. కాని మిగిలిన లోకమంతా ఎలా ఉండినదో మనకు తెలియజేయబడలేదు. ఆదికాండము 1 అంతటా లోకము "మంచిగా" ఉన్నదని దేవుడు చెప్పిన విషయము మనకు తెలుసు. బైబిలు పండితులు దీనికి సమ్మతిస్తారు, మరియు ఈ సందర్భములో, హెబ్రీ పదమైన *తోబ్,* "మంచిది" అని అనువదించబడుతుంది, మరియు "దేవునికి ఇష్టమైనదిగా ఉన్నది" మరియు "భౌతికముగా అందముగా ఉన్నదని" దీని అర్థము. అయినప్పటికీ, భూమిని లోపరచుకొను బాధ్యత మానవులకు ఇవ్వబడినది అను సత్యము ఇంకా చేయవలసిన పని మిగిలియున్నది అని తెలియజేస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుడు ఏదెను తోటలో నడిచేవాడని ఆది. 3:8 సెలవిస్తుంది. కాబట్టి, అది ఆయన నివసించుటకు యోగ్యమైన స్థలముగా ఉండెను. ఇంతకు ముందు పాఠంలో మనము చూసినట్లు, తోటలో ఆయన ఆదాము హవ్వలకు యాజక బాధ్యతలను ఇచ్చాడు. కాబట్టి, తోట ఆయన యొక్క పవిత్ర స్థలము లేక దేవాలయమైయుండినది.

అయితే మిగిలిన ప్రపంచమంతా వేరుగా ఉండినది అని ఈ సత్యములు సూచిస్తాయి. సాంస్కృతిక ఆజ్ఞ ద్వారా, మానవులు తోట సరిహద్దులను దాటి మిగిలిన లోకములోనికి వ్యాపించాలని, మరియు వ్యాపించుచుండగా దానిని లోపరచుకోవాలని, లోకమంతటిని దేవుని యొక్క సన్నిధి ఉన్న తోటగా మార్చాలని దేవుడు ఆశించాడు.

లోకమును సాగుచేయుటతో పాటుగా, భూజంతువులను పాలించు బాధ్యత కూడా మానవాళికి ఇవ్వబడినది. తరువాత దినములలో దేవుని ధర్మశాస్త్రము జంతువులను కాయుటను గూర్చి ఇచ్చిన నియమములలో దీనిని గూర్చిన అవగాహనను మనము పొందవచ్చు. పెంపుడు జంతువుల విషయములో: నిర్గమ. 20:10 వాటికి వారపు విశ్రాంతి దినమునిస్తుంది; అది వారికి శారీరిక ఒత్తిడిని కలిగిస్తుంది కాబట్టి ద్వితీ. 22:10 అసమానముగా కాడిని మోపించుటను నిషేధిస్తుంది; అడవి జంతువుల విషయములో: అవి బీడు విడువబడిన భూమిలోనిది తినుటను నిర్గమ. 23:11 అనుమతిస్తుంది; పొదుగుచున్న అడవి పక్షిని పట్టుకొనుటను లేక చంపుటను ద్వితీ. 22:6, 7 నిషేధిస్తుంది.

భూమి మీద మరియు దానిలోని సృష్టముల మీద మనకు ఇవ్వబడిన బాధ్యతలు, లోకము కేవలం మన ఉపయోగము కొరకు మాత్రమే లేదు అని సూచిస్తుంది. భిన్నముగా, అది ప్రాధమికముగా దేవుని ఉపయోగము కొరకు ఉనికిలో ఉన్నది. కాబట్టి, ఆయన స్వరూపములుగా, ఆయన "మంచిది" అని పిలచినవాటిని భద్రపరచు మరియు కాయు బాధ్యత మనకు ఉంది, మరియు వాటికి హాని కలిగించు విధముగా గాక వాటిని వృద్ధి చెందించు విధముగా సాగుచేయు బాధ్యత మనకు ఉంది.

మనము దేవునితో, ఇతర ప్రజలతో, మరియు మన చుట్టు ఉన్న లోకముతో అనుబంధపరచుకొను విధానములో దేవుని స్వరూపములమైయుండుటకు అనేక పరిణామాలు ఉన్నాయి. భూమి మీద దేవుని ప్రతినిధులముగా, మన ఆలోచనలు, స్వభావము మరియు భావనలు ఆయనను ప్రతిబింబిస్తాయి. మరియు ఆయన ఉద్దేశ్యములను నెరవేర్చు విధముగా, ఆయన సృష్టికి మరియు సృష్టములకు ప్రయోజనకరమైన విధముగా మరియు ఆయనకు మహిమను తెచ్చు విధముగా మన పాత్రలను పోషించుటకు ఆయన మనలను వ్యక్తిగతముగా బాధ్యులను చేశాడు.

## ముగింపు

ఈ పాఠంలో, దేవుని స్వరూపముగా మానవాళి యొక్క పాత్రను మనము చూశాము. అబద్ధ దేవతల యొక్క స్వరూపములను మరియు నిజ దేవుని యొక్క స్వరూపములను పోల్చుట ద్వారా మన స్థానమును మనము విశదీకరించాము. దేవుని స్వరూపములుగా మనము కలిగియున్న నైతిక,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తార్కిక మరియు ఆత్మీయ గుణములను మనము వర్ణించాము. దేవునితో, ఇతర మానవులతో, మరియు మిగిలిన సృష్టి అంతటితో మనము కలిగియున్న అనుబంధములను మనము పరిగణించాము.

అనేక ఆధునిక తత్త్వశాస్త్రములు పూర్తిగా మనుష్య-కేంద్రీకృతములైయున్నవి. సర్వోన్నతమైన అధికారముగా దేవుని మీద దృష్టి పెట్టుట మానవులను బానిసలనుగా చేస్తుంది అని వారు నమ్ముతారు; మరియు దేవుని ప్రక్కనబెట్టి మానవాళి మీద దృష్టిపెట్టుట స్వయం-యోగ్యతను మరియు నిశ్చయతను బలపరుస్తాయని నమ్ముతారు. కాని ఇది పూర్తిగా భిన్నమైనదిగా ఉన్నది. భూమి మీద దేవుని స్వరూపములుగా, మనము సొంతగా ఎన్నడును కలిగియుండలేనంత యోగ్యతను మరియు ప్రాముఖ్యతను మనము కలిగియున్నాము. దేవుడు తన స్వరూపమును మనకిచ్చి, మనలను రాజులనుగా చేశాడు. ఆయన పరిపాలనకు ప్రాతినిధ్యం వహించు, ఆయన ఇచ్చిన అధికారమును ఉపయోగించు, ఆయన స్వభావమును వ్యక్తపరచు, మరియు ఆయన చిత్తమును జరిగించు బాధ్యత మనకు ఇవ్వబడినది. దీని కంటే ఎక్కువ విలువను మరియు నిశ్చయతను మానవాళికి ఏమి ఇవ్వగలదు?



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.